

Regd No. M 1118

వంపుటం 46 సంచిక 137

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

శనివారం 18 8-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



త్రిపుర ప్రాంతంలో సరిహద్దు రక్షణ బాధ్యత సైన్యాల కైవసం

పాక్ సేనల సమీకరణ ప్రమాదం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చర్యలు

లోక్‌సభలో రక్షణమంత్రి కృష్ణమీనన్ వెల్లడి: ఒప్పందం ఉల్లంఘించిన కరాచీకి అధిక్షేపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

త్రిపురా ప్రాంతంలో పాకిస్తాన్ సైన్యాలను సమీకరిస్తున్నందున ఆ సరిహద్దు రక్షణ బాధ్యతను సైన్యం స్వీకరించిందని, రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఇవాళ లోక్‌సభలో వెల్లడించారు. ఇంకా అక్కడికి సైన్యాలను పంపలేదుకాని, అవసరంవస్తే పంపుతామని, ఈ లోగా, అస్సాం రైఫిల్ దళాన్ని బలపరుస్తున్నామని ఆయన చెప్పారు.

లోక్‌సభలో శ్రీ ఎస్. ఎన్. సిన్హా ప్రశ్నకు శ్రీ మీనన్ పై విధంగా సమాధానమిచ్చారు. త్రిపురాసుంచి పాకిస్తానీలు దొంగచాటుగా పాకిస్తాన్‌లో ప్రవేశించకుండా నివారించేందుకు పాకిస్తాన్ సేనలు సమీకరిస్తున్నదా అని అడిగా, పాకిస్తాన్ ఉద్దేశ్యాలేమిటో తెలుసుకోగలగటం కష్టమని మీనన్ అన్నారు. ఆ ప్రాంతంలో ఉభయ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందాన్ని పాకిస్తాన్ తృణీకరించడం జరిగింది. ఇందుకు పాకిస్తానుకు అక్షేపణ తెలిపాం. ఇంకా ఇతర చర్యలు తీసుకోవలసివస్తుంది.

త్రిపురలోని పోలీస్ పోస్టు చిట్టగాంగ్ డిప్యూటీ కమిషనర్‌ను కలుసుకుంటూ దాగి ఉన్నారని కూడా మీనన్ తెలిపారు.

పాక్ విమానాల అతిక్రమణ

3 మాసాల్లో 7 సార్లు జరిగినట్లు మీనన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17 పాకిస్తాన్ గడచిన మూడు నెలల్లో 7 సార్లు మన విమాన పరిధిని అతిక్రమించినట్లు రక్షణమంత్రి కృష్ణ మీనన్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

కిటిలో మూడు అతిక్రమణలు యుద్ధ విరమణ హద్దు ప్రాంతంలో మిగతావి ఇతర చోట్లనూ జరిగినవనీ ఈ సందర్భంలో పాకిస్తాన్ ప్రభుత్వానికి అక్షేపణలు పంపామనీ ఆయన తెలిపారు. సమితి ప్రధాన సైనిక పరిశీలకునికి ఫిర్యాదు చేశామని కూడా ఆయన అన్నారు. వారి జవాబు లోపం ఇంకా పరిశీలిస్తూనే వున్నామని కూడా అన్నారు.

నేపాలీ విమాన ప్రమాదం

ఖట్మండు, ఆగస్టు 16 ఈనెల 1వ పశ్చిమ నేపాల్‌లో నేపాలీ విమానం కూలిపోగా మరణించిన 10 మందిలో 5 కేసులను విన్న ధోరీ పట్టణానికి తీసుకొచ్చారు. కేసు నాశనరంగా అనిపించేలా లేదంటున్న నేడు పోస్టుకాలు తీసుకు వెళ్లి లేకపోయారు. ఈ కుటుంబీకులు రాయబారి శ్రీ భాగా శేఖర్ బజాజ్.

మిగిలిన 5 కేసులను ప్రమాద స్థలం వద్ద విన్నకి దహనం చేశారు.

భారతదేశంలో పూర్వపు ఫ్రెంచిపలనలైన పాండిచ్చేరి, కరైకాల్, మాహే, యానాంలను భారత ప్రభుత్వానికి అప్పగించిన మే 28 వ తారీఖు దేశాల ఒప్పందం చేసుకున్నాయి. ఐదు దేశాల అధ్యక్షులు చేవ్రాలు చేసిన ఆ ఒప్పందం ప్రతులను, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, భారతదేశంలోని ఫ్రెంచి రాయబారి జేకోపాల్ గార్నియర్ ఆగస్టు 16 వ తేదీన పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నారు

పశ్చిమ ఇరియన్ మరో కాంగో కాబోదు

డాక్టర్ సుకర్నో హామీ

జకార్తా, ఆగస్టు 17:

పశ్చిమ ఇరియన్ ఇండోనేషియాలో లీనమైనప్పుడు అక్కడ కాంగోలో ఏర్పడిన పరిస్థితి ఎన్నటికీ ఏర్పడదని అధ్యక్షుడు సుకర్నో నేడు విశదంచేశారు.

ఇండోనేషియా స్వాతంత్ర్య ప్రకటన వార్షిక వారి ఉత్సవం సందర్భంలో ప్రసంగిస్తూ డాక్టర్ సుకర్నో ఈ విషయమై ఇంకా ఇట్లా అన్నారు. పశ్చిమ ఇరియన్ అంతటా శాంతి భద్రతలను కాపాడటానికి తగినబలం, బలగం మాకువుంది. కాబట్టి ఇరియన్ మా చేతుల్లోకి వచ్చినప్పుడు కాంగోలాంటి అవాంతరం ఏర్పడుతుందేమోనే భయం ప్రపంచరాజ్యాలు పెట్టుకోనక్కరలేదు. ఇరియన్‌లో వుండిపోయే డచ్చివారెవరైనా పాపాలిక చర్యలకు దిగితే వారిని అణచివేయటానికి మేము సిద్ధంగా వున్నాము.

ఈ వార్షికోత్సవం సందర్భంలో ఇండోనేషియా రాష్ట్రాలన్నీ తెలుపుతూ భారతరాష్ట్రపతి, ప్రధాని తదితర దేశాల అధిపతులూ, రాయబారులూ అనేకమంది డాక్టర్ సుకర్నోకు సందేశాలు పంపారు.

సమితి హామీలో రక్షణకి మలయా సేనలు

పశ్చిమ ఇరియన్ ఇండోనేషియాలో లీనం కావటానికి ముందు సమితి పరిపాలనలో వుండే కాలంలో అక్కడ శాంతి భద్రతలు రక్షించటానికి మలయా సేన పంపబడ వచ్చునని తెలిసింది.

అక్కడికి కావలసిన వెయ్యిమంది సైనికులనూ మలయాసుంచే పంపించేందుకు సమితి శాశ్వతశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ ఆలా చిత్తగించారనీ, వారు త్వరలో మలయా ప్రభుత్వానికి ఈ విషయమై వ్రాయగలరనీ తెలుపుతోంది.

ఢిల్లీలో బాంబు ప్రేలుళ్ళు కారకులు

ఏడుగురి అరెస్టు: మేజస్ట్రేటు విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16: సుందరుండు పామాను బట్టబయలుగా తిరుగుతూ చేస్తున్న కొంతమంది వ్యక్తులను ఢిల్లీ పోలీసులు అరెస్టుచేశారని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఆగస్టు 14: రాత్రి జరిగిన ఒక ప్రేలుడు సంఘటనవల్ల, పరుసజాబరుతున్న ఇటువంటి సంఘటనలకు కారకులెవరో, అసలు ఏ పుడ్ స్థాయిలో అందుకు పూనుకుంటున్నారో తెలుసుకునేందుకు కొంత అవకాశం చేర్చడిందని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

ఈ సందర్భంలో ఎనుగురు వ్యక్తులను అరెస్టుచేశారని, వారిలో ముగురిని లాంఛనప్రాయంగా నిర్బంధంలోకి తీసుకున్నారని, వారి ఇళ్ళనుకూడా సోదా చేశారని మంత్రి వెల్లడించారు.

కొంతమంది మతవాదులు, ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఈ సంఘటనలకు కారకులవి కావచ్చునని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

గతరాత్రి ఢిల్లీలోపల్ల జాడిచేసి పట్టుకున్న ఏడుగురిలో ముగ్గురిని మేజస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. 14 రోజులపాటు వారిని నిర్బంధంలోవుంచవలసిందిగా మేజస్ట్రేట్ ఆదేశించారు. వర్తమాన కొనసాగుతోంది.

తారాపూర్ అణువిద్యుత్కేంద్రం నిర్మాణం అమెరికాకు అప్పగింత

బాబా నచ్చచెప్పినందున పథకం ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

బొంబాయి సమీపంలోని తారాపూర్‌లో అణువిద్యుత్ కర్మాగారాన్ని నెలకొల్పే పనిని అమెరికన్లకే అప్పగించేందుకు భారత ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిసింది.

భారత అణుశక్తి సంస్థ డైరెక్టరు డాక్టర్ హోమీ జె. భాభా గతి వారం తుంలో రాజధానికి వచ్చి ప్రధాన మంత్రి నీ, సీనియర్ ఉద్యోగులనూ కలుసుకొని చర్చలు జరిపారు. ఈ పనిని అమెరికన్లకు అప్పగించినట్లే వుంటే అవసరాలను ఆయన వారికి వివరించినట్లు తెలిసింది. ఇటువంటి కర్మాగారాలపై ఇప్పటికే అధికారం తమకు వుండాలని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పట్టుపడుతున్నది. అది భారతదేశానికి ఇష్టం లేదు. ఆ చిక్కును తప్పించుకోవటానికి ఇదొక మార్గం చూడవచ్చునని డాక్టర్ భాభా అన్నారట.

అమెరికా ఇదివరలో అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో వుండాలనే అన్నది ఇప్పుడిదాకా కూడా అమెరికా ఆ వాదానికి కట్టుబడి వుంటూనంటే అప్పుడు భారతదేశం ఈ పనిని ఫ్రెంచివారికి అప్పగించవచ్చు. ఫ్రెంచి ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థ ప్రమేయాన్ని నిరాకరించటానికి సిద్ధంగా వున్నదనీ, కర్మాగార నిర్మాణానికి కావలసిన విదేశీ ద్రవ్యం సమకూర్చేందుకు అప్పు పెట్టటానికి కూడా అది సుముఖంగా వున్నదనీ నిష్పక్షపాతులైన వర్గాలవారు అన్నారు.

ఈ కర్మాగార నిర్మాణం సందర్భంలో భారత అణుశక్తి సంస్థ కొందరు పలికింది. ఒక అమెరికన్ సంస్థ పెట్టవలెనని అన్నట్లయితే తక్కువగా వుంది. ఆ సంస్థకు ఆర్థిక సహాయం చేయటానికి అమెరికా ప్రభుత్వం కూడా సంసిద్ధత తెల్పింది.

భారత అణుశక్తి సంస్థకు చెందిన సీనియర్ ఉద్యోగుల బృందం ఒకటి ఇటీవల అమెరికా, ఫ్రాన్సు వెళ్ళి ఈ కర్మాగార నిర్మాణం గురించి సమాలోచనలు జరిపి వచ్చింది.

ఇటువంటి పనులు ఇతర విషయాలలో అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యం క్రింద ఉండటం, బడ్జెటుకాలవ్యయం సమస్యలు కారణాలకు విరుద్ధమని భారతదేశం భావిస్తున్నది.

నిర్ణయం జరగలేదని మంత్రి వెల్లడి

లోక్‌సభలో విన్న విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి దినేష్ సింగ్ ఈ విషయమై వచ్చిన ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరంగా తారాపుర పంగతులు తెలిపారు. తారాపూర్‌లో ఒక సమగ్రమైన అణువిద్యుత్ కర్మాగారాన్ని నెలకొల్పటానికి ప్రపంచం అంతటినుంచీ సెండరు లాహ్వానించాము. 1961 ఆగస్టు 31 వ తేదీ గడువు పెట్టాము. అవాటికి అమెరికా నుంచి 3, బ్రిటన్ నుంచి 2, కెనడానుంచి 1, ఫ్రాన్సు 1 నుంచి మొత్తం 7 టెండరు వచ్చాయి. వాటిని పరిశీలించటం పూర్తి అయింది. కాని దీనిని ఇంకా నిర్ణయించవలసి వుంది. ఇంకా నిర్ణయించలేదు.

ఈలోగా కర్మాగారం నెలకొల్పదలచి పోట్ట పద్ధతిలో పరిశీలన చేయటం వీరికి విద్యుత్శక్తి సరఫరాకు కలసిన ఎప్పటికి శక్తికి కార్యాలయాల నిర్మాణం వగైరా పనులు వేగవంతం కావటం కుదురుతున్నాయి. కర్మాగారంలో పనిచేసేవారు నివసించేందుకు ఒక కాలనీ పట్టణాన్ని నిర్మించే ప్రయత్నం కూడా వుంది.

తంతి తపాలాశాఖ కార్యక్రమాలు

ఋణంకోసం ప్రపంచ బ్యాంకు వద్దకు ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, ఆగస్టు 16 తంతి తపాలాశాఖ తృతీయ ప్రణాళికా కార్యక్రమం విషయంలో ప్రపంచ బ్యాంకు ఋణం సేకరించేందుకుగాను సంప్రతింపులు జరిపేందుకు తంతి తపాలాలోర్డు అధ్యక్షుడు శ్రీ పంజప్పగౌడ నాయకత్వాన ఒక ప్రతినిధి బృందం శనివారం వాషింగ్టన్ బయలుదేరుతోంది. ఈ బృందంలోనే ఎం. అగర్వాల్ శ్రీ జగదీశ్ ప్రసాదులు ఉన్నారు.

తృతీయ ప్రణాళికలో తంతి తపాలాశాఖ కార్యక్రమాలకు మొత్తం 77 కోట్ల రూపాయల వ్యయాన్ని అంచనా వేశారు. రైలుమార్గాల విద్యుద్దీకరణ పద్ధతిలో కలసిన తంతిమార్గాలకు 11 కోటు ఖర్చౌతుంది.

లండన్, ఆగస్టు 16 మాస్కోలోని అమెరికన్ మేగజైన్ 'న్యూస్‌వీక్' ప్రతినిధిని రష్యాలోనుండి బహిష్కరించినట్టు రష్యా వార్తా సంస్థ 'టాస్' నేడు జల్లడి చేసింది.

ఈ పత్రికా ప్రతినిధి పేరు శ్రీ విలియమ్ కొహాన్. వారు రష్యాలో విదేశ పత్రికా ప్రతినిధుల ప్రవర్తనా ప్రమాణాలను అతిక్రమించారని రష్యా పరించి అనుచితమైన వార్తలు సంపారని టాస్ తెల్పింది.

మొత్తం 342 అణుబాంబుల పరీక్ష. రోజుకు 3 హిరోషిమా బాంబులశక్తికి సమానం

లండన్, ఆగస్టు 16 ప్రపంచంలోని అణ్వస్త్ర పాటవ పరీక్షల ప్రేలుడు శక్తి ఇప్పటికే గత 17 సంవత్సరాలలోనూ రోజుకు మూడు చొప్పున హిరోషిమాపై ప్రయోగించిన రకం అణుబాంబులను ప్రేల్చినదానికి సమానం అని బ్రిటన్ వారపత్రిక 'టీస్ న్యూస్' ప్రకటించింది.

ఇంతవరకూ ప్రపంచానికి తెలిసి అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్సులు 842 అణ్వస్త్ర పరీక్షలు జరిపాయనీ, ఇందులో మొదటిది 1945 జూలై 16 వ న్యూమెక్సికోలో జరిగిందనీ, వీటన్నింటి శక్తి కలిపితే 8F5 మెగాటన్నులంటుందనీ అంటే ఇది 8EEO లక్షల టన్నులకు టి.ఎన్.టి కి సమానమైన ప్రేలుడు శక్తి అని ఈ పత్రిక వివరించింది. ఇంతవరకూ యుద్ధ కాలపు లోనూ, శాంతి కాలములోనూ జరిపిన ప్రేల్చిన పంగుకుండు పామాణికి ప్రేలుడు శక్తి అంతా కలిపితే ఇంతే వుండవచ్చు అని ఈ వ్యాసం వివరించింది.

ఈ ప్రేలుడు శక్తి 17760 హిరోషిమాపై ప్రయోగించిన బాంబులకు సమానం అంటే కనీసపక్షం పంతొమ్మిదిలక్షలమంది హిరోషిమా నాగసాకులపై ప్రయోగించిన రకం బాంబులు ప్రతిరోజూ మూడేసి ప్రయోగించిన దానికి సమానం అని ఈ పత్రిక వివరించింది.

3-వ ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తి లక్ష్యం పునఃపరిశీలన

రూర్కెలా ఫ్యాక్టరీ అనుకున్నటు సాగకుండా ఉన్న ఫలితం: లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17:

మూడవ ప్రణాళికలో ఉక్కు ఉత్పత్తికి నిర్దేశించుకొన్న లక్ష్యాన్ని పునఃపరిశీలించుకోవలసిన అవసరం కలిగిందని ఉక్కు, భారీపరిశ్రమల మంత్రి సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో అన్నారు.

రూర్కెలా కర్మాగారంలో ఉత్పత్తి అవుతున్న ప్రకారం పాటించటానికి అవసరాలు కలగట్టం, హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్ యూనియన్ వ్యవస్థలకర్మాగారాలలో విస్తరణ కార్యక్రమాలూ జరుగుతూ వుండటం ఉక్కు కర్మాగార నిర్మాణాలూ ప్రారంభించటంలో కొంత జాగు జరగటమూ ఇందుకు కారణాలని ఆయన చెప్పారు.

ఎగుమతుల ఉత్పత్తికి ఈ ప్రణాళికలో పెట్టుకొన్న లక్ష్యాన్ని మా తరం పాటించవలసి వుంటుందని ఆయన అన్నారు.

శుభవార్త

1962 ఆగస్టు 17 వ తేదీన చీరల శాఖ ప్రారంభించితిమని ఎల్సన్స్‌వారు తెలియచేసి సంతోషిస్తున్నారు

మిక్కిలి నాణ్యమైన చీరలు — న్యాయమైన ధరలకు— పరిక్రొత్త నాణ్యమైన పరకు పరిమితమైన సొమ్ము తల వారికి కూడా అందుబాటులో గలవు — మా చీరల శాఖలో మీకు కావలసిన ప్రతి రకము లభించగలదు.

195, మౌంట్ రోడ్, మద్రాసు-2 ఫోన్. 85340

ది చోడవరం కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్ నెం. బి. 1109 రు

(చోడవరం సహకార పంచదార ఫేక్టరీ)

గోవాడ, (చోడవరం తాలూకా) విశాఖపట్నం జిల్లా

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా విశాఖపట్నంజిల్లా, చోడవరంతాలూకా, గోవాడ గ్రామంలో సహకార పద్ధతిని ఏర్పాటుచేయ నుద్దేశింపబడిన పంచదార ఫేక్టరీ నిర్మాణము పూర్తికాబడి, ప్రస్తుతము, 1962 నవంబరు మాసాంతములో ప్రారంభమగు చెఱకుపంట సీజనులో పంచదార తయారుచేయుటకు సిద్ధముగా యున్నది సభ్యులవద్దనుండి తీసుకొనవలసిన అగ్రిమెంటు ఫారములు మొదలగునవి త్వరలో తయారుచేయబడి, సభ్యుల వద్దనుండి వ్రాయించుకొనబడును గనుక, సభ్యులెల్లరు ఫేక్టరీకి చెఱకు సప్లయి చేయుటకు సిద్ధముగా వుండవలసినదిగా కోరడమయినది ఇంకను కొద్ది షేర్లే వున్నవి గనుక షేర్లు కావలసినవారు త్వరలో తీసుకోవలయునని తెలుపడమైనది

గోవాడ, తేది 9-8-62

జనరల్ మేనేజరు

పాలస్తీన్ (మద్రాస్) ఫోన్ 88310
రాజకుమారి థియేటర్ యజమానులు
పాండీ బజార్ - టి. నగర్.
రోజూ మ॥ 3, సా. 6-15, రా. 9-30 కి (అందరికీ)
ఎనిమిదవ వారం ఘంటా దెబ్బ!
'ఈ యేడాది మేటిచిత్రం' అని ప్రపంచ విమర్శకులచేతనుండి అభినందింపబడిన చిత్రం
బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, అజాను బాహువులైన ఖలుడు ఛత్రపతి ధవళ గడించి, తోకాడుల చాటిపోకుండా! మీరు ఇట్టి ఉద్రిక్తత, సంగతులు ఉత్కంఠతో ఉత్కంఠతో మరి చిత్రంలోను చూడలేరు
'నవరోస్ ఫిరంగులు'
(కలర్ & సినిమాస్కోపు)
గ్రెగరీ పెక్ — డేవిడ్ నివెన్
ఆడ్వాన్సు బుకింగ్, కడపటి ఆట తర్వాత బస్సుల వసతి గలదు

వేలము ప్రకటన

శ్రీ శ్రీశైల దేవస్థానము శ్రీశైలములో యాంత్రిక దేవస్థానము క్యాంటీను ప్రయోగాలుగా పడుపుకొనుటకు 1372 వ ఫసలీకి పది మాసములకు 1-9-62 తేదీనుండి 30-6-63 తేదీ వరకు పడుపుకొను హక్కును దేవస్థానము ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే 27-8-62 న మధ్యాహ్నము మూడు గంటలకు బహిరంగ వేలము చేయబడును. క్యాంటీనుకు సంబంధించిన దేవస్థానము వారి కట్టించియుండు బిల్డింగు అందులో యంత్రములు, కుర్చీలు, బల్లలతో కూడి (పాత్రి పాత్రలు వగయిరా తప్ప) వేలము చేయబడును

వేలము షరతులు మరియు ఇతర వివరములు కావలసియుండిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ త్రిమురాంబ మల్లికార్జున స్వామి దేవస్థానము, శ్రీశైలము, కర్నూలు జిల్లా అని వ్రాసికొని స్వయముగా వచ్చిగాని తెలుసుకొనవచ్చును

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
శ్రీశైల దేవస్థానము. శ్రీశైలము

ఆగ్నేయ రైల్వే

ఈ రైల్వే సరిహద్దులలో చేపలు పట్టుట, గడ్డికోసుకొనుట మొదలగు హక్కుల వేలము అమ్మకము

(1) రైల్వేస్థలములో గడ్డికోయుటకు (2) రైల్వేస్థలములోగల చెట్లు మండి పండ్లు తీసికొనివోవుటకు (3) ఈ క్రింద ఇవ్వబడిన టెటాఫుర్ ఇంజనీరింగు సెక్షనులోగల స్టేషనికి మిటీ మరియు ఇతర రిజర్వాయర్లు మరియు నూతులనుండి తప్ప రైల్వే పరిహద్దులలోగల మట్టి - నుంచులనుండి నీరుతీసికొనుటకు మరియు అందులో నే చేపలు పట్టుటకుగల హక్కులు 1-7-62 నుండి 30-6-63 వరకు అప్పజెప్పుటకు వేలము బహిరంగముగా జరుపబడును.

1. డోయిక్లల్లు నుండి రాయ్‌ఘడ (2) రాయ్‌ఘడనుండి పార్వతీపురం. అసిస్టెంటు ఇంజనీరు, రాయ్‌ఘడ వారి ఆఫీసులో 23-8-62 తేదీన వేలము చేయబడును

గమనిక పై వివరించిన సెక్షనులలో స్టేషన్ యార్డులు మినహాయింపబడును

షరతులు: ఎ) వేలములో జయము పొందిన అభ్యర్థి వేలము ముగిసిన వెంటనే వేలముపాడిన సొమ్ములో 25% డిపాజిట్టుగా కట్టవలెను. వేలము అంగీకారపు ఉత్తర్వులు పొందిన ఏడు దినములలోగా మొదటివారు అంతిసొమ్ము క్రింద యిచ్చినవిధముగా సెక్యూరిటీ డిపాజిట్టు మరియు పార్టీచే వ్రాసి ఇవ్వవలసిన కాంట్రాక్టు స్టాంపు, ఫారము కట్టనిచో డిపాజిట్టు వస్తుపోవడమునకు లేనిచో యీ సొమ్ము సెక్యూరిటీ డిపాజిట్టులో ముగా గుర్తింపబడును

బి) ఎక్కువ పాటకూనిచే పూర్తి సొమ్ము ఎట్టి పరిస్థితులలో నైనను తమ హక్కులను పొందదేమోయని చెల్లించవలెను

సి) రైల్వేవారు వేలమునిలిపివేసి లేక పాటదారుల్ని మొత్తమును రిజర్వు చేసికొనియున్నారు ఈ మొత్తము గతి మూడు సంవత్సరముల పాటమొత్తము సరాసరికంటె తక్కువ ఉండరాదు.

సెక్యూరిటీ డిపాజిటు ఎ) గడ్డికోసి తీసికొనిపోవుటకు మరియు పండ్లు ఏరుటకు లైసెన్సు రుసుము. వేలము పాటలో 10% ఇది పాటా 1-టిలోని అయిటమ్ 1 & 2 నకు చేరువేరుగా ఉండవలెను లైసెన్సు ఒక సంవత్సరమునకు మాత్రమే యివ్వబడును (2) చేపలపట్టుకొను అధికారమునకు లైసెన్సు వేలము పాటలో 10%. ఈ లైసెన్సుకూడా ఒక సంవత్సరమునకు మాత్రమే యివ్వబడును. డిస్ట్రిక్ ఇంజనీరు/అసిస్టెంటు

జయరాజ్ (సైదాపేట) ఫోను 87190
19-8-62 ఆదివారం ॥10 గంటలకు
'భూకైలాస్' (తెలుగు)
రామారావు, జమున, నాగేశ్వరరావు, రంగారావు
ప్రస్తుత సినిమా: "పాతాళభైరవి"
2-వ వారము రోజూ 3 ఆటలు

100% నీరు పారని
టార్పాలిను లు
కాన్‌వాస్ & కవర్లు
బిల్లర్‌బాక్సు, టోకుగాను
వివరములకు
Ganga Damji & Co,
TALPATRIWADA,
34/36 D'Souza Street
BOMBAY 3
ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

కావలెను

30 అడుగులు అంతకుపైన పొడవు, 8 అడుగులు అంతకుపైన వ్యాసంగల పొగలంకాపైర్ బాయిలర్ కావలెను బాయిలర్ పనిచేయకుండుటకు పూర్వం బాయిలర్ ఇన్‌స్పెక్టర్ చూసి ఆమోదించియున్న సర్టిఫికెట్ అయితే అదియు, ప్రస్తుతం అది పనిచేయకుండ ఉండుటకుగల కారణములన్నిటి, ఎప్పుడు యీ బాయిలర్ పుట్టినోటు, దానికి కావలసిన ధరవివరిస్తూ, కాస్టు నెంబరు 2243, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1 వ్రాయగోరడమైనది.

అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యానికి

మద్రాసు హైకోర్టు

బాబా నెం 2778/62

వాది ఏ. వి. జానకిరామన్,
ప్రతివాది కొంపల సిద్దరాయయ్య చెట్టి, కేరవ్యాపారం, మాదరపాకం, పోస్టు శ్రీపెరంబుదూరు

పైన తెలిపిన ప్రతివాదికి నూలు అమ్మి వందున కాక్షిపదిహేను రు 683/-సు వసూలు చేయదగియున్నదని వాదిచే 2-వ జడ్జి ఎదుట తేదీ 29-8-62 ఉ॥ 11 గం॥కు వేయబడినది. అప్పుడు ప్రతివాది హాజరు కానిచో పరోక్షమున తీర్మానమగును

కె. ఎం. కృష్ణం, వాది వక్కీలు

దక్షిణ రైల్వే

సెండరు నోటీసు

రైల్వే డిపార్టుమెంటు వారిచే వడుపబడుచున్న రిఫ్రెషుమెంటు రూములు డిజైనింగు కొరకు 1-10-1962 న లేదీనుండి 6 నెలలకాలము వంటచెయ్యి (అగ్ మార్క్ అయిన నుండిది) సప్లయి చేయుటకై సీలువేసిన సెండర్లను చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగు), దక్షిణ రైల్వే, మద్రాసు-3, వారి చే కోరబడుచున్నవి. రైల్వే రిఫ్రెషుమెంట్ గోడౌన్, రాయపురల, మద్రాసు-13 వద్ద యీ సెయ్యి స్వంత ఖర్చులతో డెలివరీ చేయవలెను

సెండరు ఫారము ఒకటికి రు 5/- వంతున పుచ్చుకొని ఫారములు అమ్మబడు ఆఖరు తేదీ 28-8-1962 మ॥ 3 గంటలవరకు

ఎర్నెస్టు సొమ్ము రు 500 చెల్లించుటకు ఆఖరు తేదీ 31-8-1962 మ॥ 3 గంటల వరకు

సెండరు తెరచు తేదీ 5-9-1962 మ॥ 3 గం॥ వరకు.

సెండరు ఫారములు ఖరీదు, ఎర్నెస్టు సొమ్ము క్రింద చేసే చెల్లింపులు రొక్కముగా లేక మనియార్డరుద్వారా మాత్రమే చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు-3 వారికి పంపవలెను. సెండరు ఫారములు ఇతరులకు మార్పు కూడదు వాటి ఖరీదు సొమ్ము తిరిగి ఇవ్వబడదు

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
మద్రాసు-3 || 13-8-62

జర్మన్ ఎకడమిక్ ఎక్స్‌ఛేంజ్ సర్వీస్
స్కాలర్‌షిప్పులు 1963-64
దరఖాస్తులు పశ్చిమ జర్మనీలో ఉన్నత స్థాయిని పనిచేయడానికి/పరిశోధన జరపడానికి ఆర్థిక శాస్త్రము (2), గణిత శాస్త్రము (2), వేదాంత శాస్త్రము (2), ఫిజికల్ ఎడ్యుకేషన్ (4) లలో మొత్తం పది స్కాలర్‌షిప్పుల నివ్వడానికి దరఖాస్తులు కోరబడుచున్నవి
కాలావధి మిత్రి మ్యూనిక్‌లోని గెథే ఇన్‌స్టిట్యూట్‌లో భాషాభ్యాసం—నాలుగు నెలలు, జర్మన్ కుటుంబములతో కలిసిమకాం—ఒకనెల, (క్రమబద్ధముగా పనిచేయడం/పరిశోధన ఒకసంవత్సరం వరకు
(ఎ) అభ్యర్థి పోనుకి ఎంపెన్సు నెలకి డి.ఎమ్ 350 (సుమారు 415 రూపాయలు), (బి) కోర్సు ప్రారంభం కావడానికిముందు బదువెలంకీ ఎంపెన్సు నెల ఒకటికి డి.ఎమ్ 100 (సి) విద్యాబోధనకు రుసుము వసూలుచేయరు, (డి) ప్రత్యేక ఆరోగ్య భీమా పథకపాయం (ఇ) బయలుదేరే పీడ రేవునుండి తిరిగి జర్మనీలో దదువుకొనబోయే ప్రదేశానికి, తిరిగి రావడానికి ఉచిత ప్రయాణ సౌకర్యం
అర్హతలు ఫిజికల్ ఎడ్యుకేషన్—ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మొదటి తరగతి బ్యాచులర్స్ డిగ్రీ లేక మంచి బ్యాచులర్స్ డిగ్రీతో సహా ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిప్లొమా, మరియు (ii) ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో రెండు సంవత్సరాల బోధనానుభవం ఇతర వివరాలకు (i) మంచి మార్కులతో డిగ్రీ మరియు (ii) 3 సంవత్సరాల బోధన/పరిశోధనానుభవం
ఆఖరు తేదీ దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ 1962 అక్టోబరు 10.
దరఖాస్తు ఫారము, ఇతర వివరాలు ఈ క్రింది చిరునామాకు వ్రాసి పొందవచ్చును:
మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, స్కాలర్‌షిప్స్ డివిజన్,
సెక్షన్ ఎస్‌సిసెవెన్ 1, 21, 'ఇ' బ్లాక్,
(సౌత్‌బ్లాక్ సమీపమున), న్యూఢిల్లీ.
DA 62/292

జకర్తాలో జరిగే ఆసియా క్రీడాపోటీలలో పాల్గొనడానికి వెడుతున్న భారత వాలీబాల్ బృందం. ఈ బృందం 1వ-వ మద్రాసు వచ్చింది.

క్రీడారంగం

భారత్-సింగపూర్ ఫుట్‌బాల్ పోటీ "డ్రా"

బెనర్జీ, అప్జల్ ల పతిభ

సింగపూర్, ఆగస్టు 16:

నాల్గవ ఆసియా క్రీడోత్సవంలో పాల్గొనడానికి జకార్తా వెడుతున్న భారత ఫుట్ బాల్ జట్టుకు, సింగపూర్ టీముకు నే డిక్కడ జరిగిన ఫుట్ బాల్ పోటీ 2-2 గోలులతో "డ్రా" గా అంతమైనది

ఐదు వేలమంది పోటీని తిలకించారు విరామ సమయానికి భారతీయులు 1-0 గోలుతో ఆధిక్యతనహించి వున్నారు

జట్ట విమీ రసవత్తరంగా లేదు భారతీయులలో సూటింగ్ పవర్ తగినంత కన్పించలేదు. పి. కె. బెనర్జీ (రైట్ ఎక్స్‌ట్రీమ్, అప్జల్ (సెంటర్ ఫార్వర్డ్) చెరి ఒక గోలు చేశారు

భారత గోల్ కీపర్ తిరుగాజన్ కొన్ని ఖరాదు గోలులను నివారించాడు

రాష్ట్రాలతో హిందీలో ఉత్తర ప్రత్యుత్తరాలు

కేంద్రశాఖలకు ఆదేశం: 1963-64 లోగా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 16 హిందీని అధికారభాషగా స్వీకరించిన రాష్ట్రాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీలో కూడా జరిపేందుకు వీలుగా 1963-64 ఆఖరులోగా వివిధ కేంద్రశాఖలు తగు ఏర్పాట్లు చేయాలని దేశీయ వ్యవహారాల శాఖ నిర్ణయించి ఒక కార్యక్రమం రూపొందించింది

ఈ విషయం సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ క్యాంబాన్ నేడు రాజ్యసభలో శ్రీ నవ నవ సింగ్ జాతీయకు చెప్పారు

విజయవాడ మున్సిపల్ ఎన్నికలు

కార్యకర్తలకు మంత్రి శ్రీ ఆలవాటి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 14 వ్యక్తిగత విరోధాలను, స్వార్థపరత్వాలను విడవాడి, విజయవాడలో ఈనెలలో జరుగనున్న పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించుటకు కృషిచేయాలని స్థానిక సంస్థల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేటి రాత్రి యిక్కడ కాంగ్రెస్ కార్యకర్తలకు హితవు చెప్పారు.

పట్టణంలో 27 వ తేదీన మున్సిపల్ ఎన్నికల జరిపేందుకు ఏర్పాటుచేయబడిన కేంద్రఎన్నికలను కార్యాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ, పట్టణంలో ప్రజలకు పౌరసౌకర్యాలను కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిల్ మాత్రమే మెరుగు పరచగలదని మంత్రి అన్నారు.

విజయవాడ పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల విజయం, రాష్ట్రంలో యితరచోట్ల జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోకూడా కాంగ్రెస్ విజయానికి దోహదంచేస్తుందని శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య అన్నారు.

అమ్మకము

తిరుపతి కొండలపైన పాదపద్మక్షేత్రిణి బ్రహ్మకు చేరివట్టుగా సుమారు 40' × 42' ఖాళీస్థలము కాపీతో గూడి అమ్మబడును
వివరాలకు Chandramani & Co, 117, Armenian St, Madras-1

మద్రాసు, సిటీసివిల్ కోర్టు,

O S No 551/1962

వాది శ్రీ సత్యనారాయణ & కో
ప్రతివాది అల్లం సుబ్బరాయుడు
శ్రీ అల్లం సుబ్బరాయుడు గారికి 11/233, పెద్దచెన్నపిరి, కడప రు 2267/-లను రాబట్టుకొనుటకై వాదులైన పైదాపేట VII-వ అదిషనల్ సిటీ సివిల్ జడ్జి, మద్రాసువారి కోర్టులో 28-8-62 ఉ॥ 11 గంటకు విచారణకై వాయిదాకేయబడి యున్నది. ఆ తేదీకి మీరు హాజరుకానిచో మీ పరోక్షమున డిక్రీ యివ్వబడును. టి ఎస్ నాగస్వామి అయ్యర్, బి నటరాజ్, వాదులు వక్కీళ్లు.

హాకీమ్యాచీల "డ్రా"

జకార్తా, ఆగస్టు 16 ఆసియా క్రీడోత్సవంలో హాకీ పోటీలలో మిశ్రమజట్ల పోలాంటన్నవి. వీటిని రెండు వర్గాలుగా విభజించారు

మొదటివర్గంలో (పూల్) భారత్, మలయా, దక్షిణకొరియా, హాంగ్ కాంగ్ లు, రెండవవర్గంలో (పూల్) పాకిస్థాన్, జపాన్, ఇండోనేషియా, శ్రీలంక, సింగపూర్ లు కలవు

25 వ పాకిస్థాన్ జపానీల మ్యాచి, 26 వ భారత్ మలయాల మ్యాచీ వి జరుగుతుంది పోటీలు లీగ్ ప్రాతిపదికపై జరుగుతవి.

మద్రాసుపై భారత్ గెలుపు

వాలీబాల్ పోటీ గోపాల్ ప్రతిభ

మద్రాసు, ఆగస్టు 16: ఆసియా క్రీడోత్సవంలో పాల్గొనేందుకు జకార్తా వెడుతున్న భారత వాలీబాల్ జట్టుకు, వెళ్ళకాస్త్రం వాలీబాల్ జట్టుకు నిన్న జరిగిన కొలంబో యూనివర్సిటీ యూనియన్ కోర్టులో జరిగిన ఎగ్జిబిషన్ వాలీబాల్ మ్యాచిలో భారతజట్టు 15-8, 15-9, 13-15, 15-12 పాయింట్ తో విజయ సాధించింది. హైదరాబాద్ యువ ఆటగాడు గోపాల్, శ్రీ పళనిసామి, శ్రీ జోసెఫ్ సొప్పు పటేమ, యుక్తి ప్రదర్శించారు సానిక జట్టులో దేశీ కోశర్మ ప్రజ్ఞ కొనియాడ తగినది

రెండుజట్లు ఆటగాళ్లు చేరివి భారత్ టి పి వాయర్ (కెప్టెన్), పళనిస్వామి, ఎన్ ఎస్ జేడ్, టి గోపాల్, జోసెఫ్, దేశరాజ్ శర్మ, ముత్తాలాల్

మద్రాసు పి అరికన్ను (కెప్టెన్), జి. రంగనాథన్, మహమ్మద్ బాబ్జాన్, తజుద్దీన్, రంజన్‌దాస్, సుబ్రహ్మణ్యం, ఛాలో, మురుగన్.

165 నిమిషాలలో 248 పరుగులు

లండన్, ఆగస్టు 16: కేడిక్కడ ఓవల్ లో పాకిస్థాన్ ఇంగ్లండు జట్టులకు ప్రారంభమైన ఐదవ టెస్ట్ క్రికెట్ పోటీలో మొదటి ఆటగాళ్ళు కౌలిన్ కాడ్రే, ఓడిజెన్‌స్టర్‌లు రెండవ వికెట్ జంటగా 165 నిమిషాలలో 248 పరుగులు గావించడంవల్ల మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండు మొదటి ఇన్నింగ్స్ రెండు వికెట్లకు 406 పరుగులు గావించింది.

స్కోరు వివరాలు స్వరూపమిది
ఇంగ్లండు మొదటి ఇన్నింగ్స్ - రెండు వికెట్లకు 406
(పెర్కిన్స్-57, కౌడ్రే-182, జస్టిస్ టరీ కొనసాగుతోంది-144, కౌలింగ్ వుడ్

పోలింకలో భారత్ విజయాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16: ఇటీవల హెల్సింకీలో జరిగిన ప్రపంచ యువజనోత్సవంలో భారత్ మూడు స్వర్ణపతకాలు, రెండు రజతపతకాలు, ఆరు కాంస్యపతకాలు గెలుచుకొన్నది.

ఎనిమిదిమంది ఈ పుత్సవాలలో పాల్గొన్నారు. నృత్య, సంగీతాలలో పోటీలు నిర్వహించబడినవి.

శ్రీలంక మంత్రి రాజీనామా వదంతి

పత్రికావార్తపై వ్యాఖ్యానానికి మంత్రి నిరాకరణ

కొలంబో, ఆగస్టు 16 శ్రీలంక ఆర్థిక మంత్రి ఫిలిప్ డియాస్ బండారనాయకే తమ పదవికి రాజీనామా ఇచ్చినట్లు వార్తాపత్రిక ఒకటి ప్రచురించింది

కాని నేడు ఇతర పత్రికలవారు శ్రీ బండారనాయకేని కలుసుకొని ఈ విషయం విలేకరులు అని అడగగా, తాము చెప్పేదేమీ లేదనీ, ఆ పత్రికవారే అడగండనీ ఆయన అన్నారు

శ్రీ బండారనాయకే ఈ మధ్య బడ్జెట్టును ప్రవేశపెడుతూ బియ్యం రేషను తగ్గించబోతున్నట్లు కిల్లాడించారు. ఆ తగ్గింపును అమలు చేసే సందర్భంలో మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు కలిగాయనీ, అందువల్ల ఆయన రాజీనామా ఇచ్చారనీ, ఆ పత్రిక ప్రచురించింది

కాని నేటి పుదయం శ్రీ బండారనాయకే పార్లమెంటులో, తాము వెల్లడించిన రేషన్ తగ్గింపుకు మంత్రివర్గంలోని అందరి సంపూర్ణ ఆమోదం వున్నదని చెప్పారు

చమురు రాయల్టీ వివాద పరిష్కారం

ఒకటి రెండు వారాల్లో సంభవమని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 14 1963-64 నాటికి జరగనికి కావలసిన క్రూడ్ ఆయిల్ లో పరం అడుగులో తియారయే ఉత్పత్తి సుంకే లభించగలదని ప్రభుత్వం ఆశిస్తున్నదని కేంద్ర గనులు ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడు రాజ్యసభలో వెల్లడించారు.

1962 64 సంవత్సరంలో దేశానికి 8 మిలియన్ టన్నుల క్రూడ్ ఆయిల్ అవసరమయి యుండగా, 3 80 మిలియన్‌టన్నుల మాత్రమే ఉత్పత్తి అవగలదనిఅంచనా వేశారని తెలియజేశారు

చమురు ఇంధన సంఘం పనిచేస్తున్న విధానంపై జరిగిన రెండుగంటల చర్చలో శ్రీ మాలవియా జోక్యం కలిగించుకుంటూ, కేంద్రం, అస్సామ్ ప్రభుత్వాలమధ్య చమురు రాయల్టీ పై జరుగుతున్న తగాదా ఒకటిరెండు నాళాలలో పరిష్కరింపబడవచ్చని చెప్పారు చమురునుంచి ఆదాయాన్ని పెంచుకుంటామంటే కేంద్రం సంతోషంగా అంగీకరిస్తుందని, లాభాలు ఎవరు పొందాలనే ప్రశ్న కేంద్ర, అస్సామ్‌తో బాటిని పంచుకుందామనే అభిలాష కేంద్రానికి వున్నదని శ్రీ మాలవియా తెలిపారు

లెవల్ క్రాసింగ్‌వద్ద గుడ్స్‌బండితో లారీ ఢీ

లారీ డ్రైవరుకు గాయాలు

హైదరాబాదు, ఆగస్టు 16:

కీంద్రాబాదు, హుస్సేన్ సాగర్ జంక్షన్ మధ్యలో కావలసేని లెవల్ క్రాసింగ్ వద్ద ఒక గుండ్సు బండిని లారీ ఢీ కొన్నది లారీ డ్రైవర్‌కు బలమైన గాయాలు తగిలాయి గుడ్సు బండి డ్రైవర్‌కు స్వల్పగాయాలు తగిలాయి.

ఈ ప్రమాదం ఫలితంగా గుడ్సు బండిలో ఇంజన్‌కు ప్రక్క నున్న కెట్టు పట్టలు తగిలి పడిపోయింది రైళ్ళ రాకపోకలకు సుమారు గంట వరకు ఆటంకం ఏర్పడింది.

ఖమ్మం జిల్లాలో నాలుగు ప్రాజెక్టుల పైత్యలకు దెబ్బ

భూమిశిస్తు పెంపకం బిల్లు ఫలితం

ఖమ్మం, ఆగస్టు 9 భూమిశిస్తుల పెంపుదల సందర్భంగా ఇటీవల శాసనసభలో ఆమోదించబడిన బిల్లు పటయీ జిల్లా రైతాంగంలో కాలసంచలనం కలిగిస్తోంది ఈ జిల్లాలో పరిపాలనకు అక్కరకు వచ్చే కాలువ ప్రాజెక్టులు, పాలేరు, పైలా, చేక్‌పల్లి, సింగభూపాలం, రిజర్వాయర్లు బిల్లు షెడ్యూలు జాబితాలో మొదటి తరగతి జలధారాలుగా చేర్చబడటం ఆయా ప్రాంతాల రైతులకు మరింత ఆందోళనకారణమైంది.

పాలేరు రిజర్వాయర్ క్రింద కుమారు పన్నెండువేల యకరాలు, పైలా రిజర్వాయరు క్రింద సుమారు పదువేలు యకరాలు, చేక్‌పల్లి చెరువు క్రింద వందువేలు, సింగభూపాలం క్రింద సుమారు రెండున్నరవేల యకరాల మాగాణి పొగుకోబడుతోంది. ఈ ప్రాజెక్టుల క్రింద శిస్తు రేటు గరిష్ఠపరిమితిని అందుకోగలదన్న భయం అందరినీ ఆవహించింది. పైవాటిలో పాలేరు చేతుపల్లి మినహా మిగతా రెండు ప్రాజెక్టులూ, పదవత్సరాలకి పైనిమిదిమూలాలు పీటివి పనియేసేవి కావు ఒకవేళ చేసినప్పటికీ, రెండవ కాలు తాలీ మాగాణి వేద్యానికి యీ భూములు అక్కరకు వచ్చేంతి పొరవంతిమైపని కావు.

ఖమ్మంజిల్లాలో నిర్మాణంలో నూ, ఆయకట్టులోనూ అన్నిటికన్నా పెద్ద ప్రాజెక్టులుగా భావించబడే 'పైలా' జలధారం అంతి దండగమారి ప్రాజెక్టు మరి టి లేదన్నది వ్యవసాయాధికారుల ద్వారా సుస్పష్టం. నిజాం ప్రభుత్వ కాలంలో 1929 ప్రాంతంలో కరవు పనిగా నీ కరించి పూర్తి చేసిన యీ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఖరీ ఆశలిదప్పులు తీరంతి ఏకబ్బంధిగా కనిపిస్తుంది కాని ఫలితం మాత్రం గిట్టుబాటు కాదని చెప్పవచ్చు ఈ ప్రాజెక్టుకు గ్యారంటీ అయిన నీటిధారణ లేదు వర్షాధారాలాంగే యేటినీళ్ళ బావ ప్రతి సంవత్సరమూ రిజర్వాయర్ నిండుతుందన్న హామీలేదు మొత్తం 18 అడుగులు నీట కొలత వుంటే నిండినట్లు; పండినట్టు, లేకుంటే నీటికీ, స్వాధీనం నీటికి కంట్రోలే ఉనికి ప్రతి రెండు మూడు సంవత్సరాలకొకసారి పారకాలు తప్పక రిజర్వాయర్లు అడుగులపైన నీరుంటేనే కాలువల పారకం జరుగుతుంది దిగువ క్రింద రైతు దినదినానికీ ఎప్పుడు పారకాలు వస్తాయో కాని రేపటంటున్న దాకా లాభం దొక్కడాలేదు ఈ సంవత్సరం ఇంతేకదా, రిజర్వాయర్ నీటినుంచి పన్నెండు సలక మించలేదు అదిన్నీ ఖర్చు యి పోతున్నవి. పైప్రాంతపు చిన్నాలు కనిపించటంలేదు యీ నీటితో యీ జలధారాన్ని మొదట తిరగటిలో పరీక్షించడం, మూలిగే పక్కమీద తాటికాయపడే పుండంటున్నారు

ఖిలాయ్ ఉక్కుఫాక్టరీ అభివృద్ధి క్రృషి

రష్యా, భారత, శాస్త్రజ్ఞులు సహకారం ప్రశంసనీయం

న్యూఢిల్లీ, ఆగస్టు 13 భిలాయి ఉక్కు కర్మాగారం తన ఉత్పత్తిని అందుకు నేవిధంగా పనిచేసిన తీరుపట్ల భారత, సోవియట్, ప్రభుత్వాలు పంపిణీ చేసిన ఉభయ ప్రభుత్వాలు పన్నిహితంగా సహకరించుకున్నందువలన, ఉభయదేశాల నిపుణులు శాస్త్రజ్ఞులతో కృషిచేసి నందువలన ఇది సాధ్యమైనదని నేడొక సంయుక్త ప్రకటనలో రెండుప్రభుత్వాలు తెలిపాయి. యుద్ధానంతరం ఇద్దరి భారతీ ఇంజనీర్లు, టెక్నీషియన్లు, సోవియట్ నిపుణులు పరస్పరం స్నేహపూర్వకంగా సహకరించుకున్నందువల్ల దేశ ఆర్థిక జీవనంలో ఈ ముఖ్య సంఘటన జరిగిందని పేర్కొన్నాయి భిలాయ్ పర్యన్న ఏటా 10 లక్షల టన్నుల ఇనుగాట్ ఉక్కును తయారుచేసే శక్తి సాధించగా, రెండు మూర్చి శ వ సంయుక్త ప్రకటన జరిగింది ఇక 15 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తికి తగ్గట్టుగా విస్తరణకై పని జరుగుతున్నదనీ దీని వల్ల ఆర్థికవ్యవస్థ మరింత బలపడగలదనీ రెండుదేశాల ఆశిస్తున్నట్లు నేటి ప్రకటనలో పేర్కొన్నారు.

బెంగాల్ ప్రజా సోషలిస్టులు

కాంగ్రెస్‌లో చేరడానికి 350 మంది నిర్ణయం

కలకత్తా, ఆగస్టు 14: పశ్చిమ బెంగాల్ ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు 350 మంది తాము కాంగ్రెసులో చేరనిర్ణయించుకున్నట్లు నేడు ప్రకటించారు

"దేశభద్రత విశ్వశాంతి సుస్థిరతలు: స్వాతంత్ర్యాల ఉనికికై ప్రమాదకరమైన మతి నియంత్రృత్వశక్తులు, తదితర ప్రతీశక్తులపై పోరాటం సాగించేశక్తులను మేము కాంగ్రెసులో చేరడం ద్వారా పటిష్టం చేస్తాము" అని ప్రకటనలో పేర్కొన్నారు ప్రకటనలో సంతకాలుచేసిన వారిలో శ్రీ హరిదాస్ మిత్రా కూడా వున్నారు.

న్యాయకులు భారాలు మంది కాంగ్రెసు వాదులతో పాటు బిల్లాలోగల ప్రజా సంస్థలన్నీ తీవ్రమైన అంతర్గత ప్రకటించడం జరుగుతున్నది (స్వ వి)

మార్కెట్ ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, ఆగస్టు 17
శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1	సన్నబియ్యం	63/80
2	దొడ్డుబియ్యం	51/54
3	అక్కులబియ్యం	56/60
4	నంబరు 19 బియ్యం	54/62
5	గొట్టబియ్యం	46/48
6	నెం 24 బియ్యం	67/68
7	ఎస్ కె. కె బియ్యం	60/64
8	కుమ్మ బియ్యం	59/60
9	కె 12 బియ్యం	64/65
10	ఢిల్లీ తోగాలు బియ్యం	61 00
11	తెల్ల జొన్నలు	46/54
12	నాటి జొన్నలు	37 50/45
13	ఎర్ర జొన్నలు	40/42
14	నువ్వు	166/180
15	కందులు	58/62
16	ఎర్ర కందులు	55/57
17	పెసలు	45/49
18	మినుములు	78/89
19	శనగలు	
20	తువరలు	50 50/51
21	ఉలవలు	80 75/32
22	బెల్లము	60/75
23	మిర్చి	170/232
24	చింతపండు	70/110
25	తుల్లిగడ్డ	16/21
26	గోధుమలు	65/72
27	ఎర్ర గోధుమలు	47/50
28	కుక్క గోధుమలు	61/62
29	కుమ్మలు	626/6
30	నువ్వులు	110/125
31	ఖరాతి పత్తులు చిన్నవి	75/86
32	ఖరాతి పత్తు పెద్దవి	105/109
33	ఆముదాలు	30/63
34	పత్తి గింజలు	38
35	మూలి	13.50
36.	పెద్ద కందిపప్పు	80/84
37	చిన్న కందిపప్పు	76/77
38	పెసరపప్పు	115/120
39	శనగ పప్పు	66/68
40	పీర శనగ పప్పు	54/61
41	మినపప్పు	66/75
42	అంక పప్పు	52/55
43	ధనియాలు	57/62
44.	జీలకర్రయ	

ఇంగారు మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 17: మచ్చుదాత రామయ్యగారి నంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890

1 బంగారం	125 00
2. లోక్ చీపులు	125 25
3 నవరసం	98.00
4 వెండి 100 తులాలు	215 00
5. వెండి చిల్లర తులం	2.19

మద్రాసు

మద్రాసు, ఆగస్టు 17:

నవరసం (8 గ్రాములు)	రు. 99 00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 128 75
మూసా బంగారం (10 గ్రాములు	రు. 126 75
వెండి దిమ్మలు రెడ్డి (1 కిలో గ్రాం)	రు. 219 00
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 2.25

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్ యం ఎ

రెడి 326 80 కిలోగ్రాము	రు. 191 00
తిరువన్నూరు (80 కిలోగ్రాము)	రు. 160 00
వేరుశనగకాయలు (మేలురకం) మేమినంట (16 5 కిలోగ్ర

అవుట్ పేషెంట్లకు అదనపు వసతులు

మంత్రి శ్రీ శివరామప్రసాద్ వివరణ: కాకినాడలో కొత్త బ్లాకు నిర్మాణం

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 15 "ఇర్విన్ వద్ద నుంచివచ్చి, హాస్పిటల్సులో మంగు తీసుకొని, చికిత్స పొందుతున్న వారికి, దగ్గుపొయాలు కలుగచేసేంగ్రూ,గంటల తరబడి నిరీక్షించకుండా త్వరిత్వరగా, ఆధిక సంఖ్యాక రోగులు చికిత్స పొందటానికి, హాస్పిటల్సులో, "అవుట్ పేషెంట్" శాఖలకు పెంచటము చాలా అవసరం ఇందుకు, అదనపు సిబ్బందిని, అదనపు వ్యయాన్ని ప్రభుత్వం మంజూరుచేసే లాగా చూడ్డంలో ఉంది" అంటూ, వైద్యశాఖా మంత్రి శ్రీ శివరామప్రసాద్, నిన్న సాయంకాలం, జనరల్ హాస్పిటలు ఆవరణలో, నూతన "అవుట్ పేషెంటు బ్లాక్" భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తూ, చెప్పారు. ఈ భవన నిర్మాణానికి, 25 లక్షల రూపాయల వ్యయాన్ని, ప్రభుత్వం మంజూరు చేసింది

కాకినాడ, ప్రముఖ, చికిత్సా కేంద్రంగా, రూపొందినదని, మంత్రి శ్రీ శివరామప్రసాద్, తమ ఆశాభావాన్ని వ్యక్త పరిచారు అంతేకుండా అందరు ఆయన రంగరాయ మెడికల్ కాలేజీని సందర్శించారు మెడికల్ కాలేజీ డైరక్టరు, డాక్టరు యం వి కృష్ణారావు, ప్రిన్సిపాల్ అధ్యాపకులూ, విద్యార్థులూ పాల్గొనగా చెప్పారు - డా॥ పి వి రావు, మంత్రికి సందర్శన సమర్పణ చేశారు

జనరల్ హాస్పిటలుకు జరిగిన శంఖుస్థాపనోత్సవానికి, ప్రముఖులు హాజరైనారు కనకట్టాగా మంగళగిరి వ్యాపారవేత్త, ఎమ్మెల్యే, మంత్రి కిరణ్ ప్రసాద్, మూడవ భవనానికి, శంఖుస్థాపన చేశారు ఆంధ్రప్రభుత్వ మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు మేజర్ కె యస్ రావు, మంత్రిని, ఆహ్వానిస్తూ, ఇలా అన్నారు. వైద్యవిధానం, చికిత్స, అందరికీ, ముఖ్యంగా, గ్రామీణులకు, అందుబాటులో, ఉండటానికి, తాలూకా కేంద్రాలలో, హాస్పిటల్సు నెలకొల్పటమూ, ప్రాథమిక వైద్యకేంద్రాలను, అభివృద్ధి చేయటమూ, ప్రభుత్వపథకాలు మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో, రాష్ట్ర మంత్రిగా, 80 మంచాలతో తాలూకా హాస్పిటల్సును ప్రభుత్వం స్థాపించి నిర్వహించటానికే ఏర్పాటు చేయటం, అసలు లక్ష్యము అంతే కాకుండా, శంకుస్థాపన చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేసి, గ్రామస్థులకు, వైద్యము అందుబాటులోకి, తేవడము, ప్రభుత్వపథకాలూ దేశం మొత్తంమీద, హాస్పిటల్సులో, రోగుల మంచాలసంఖ్య 18 500 ఉంది అంటే, ఇది వెయ్యింటికి 0 4 పడకలు-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హాస్పిటల్సు, రోగుల మంచాల సంఖ్య 7500 ఉంది ఇది వెయ్యింటికి 0.5 పడకలు"

గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంటు లెఫెల్ కెంట్ కల్నల్ కె యస్ రావు, తమ నివేదికలో కాకినాడ హాస్పిటలులో, రోజూవారీగా సుమారు, 1600 మంది, రోగాలకు బయట ఉంటూ చికిత్స పొందుతున్నారని 517 మంది హాస్పిటలో ఉంటూ చికిత్స పొందుతున్నారని తెలియచేసారు రంగరాయ మెడికల్ కాలేజీ డైరక్టరు డాక్టరు యం వి కృష్ణారావు ప్రసంగిస్తూ ఈ జనరల్ హాస్పిటలను, మూడవ తుందపర్వ ప్రణాళిక కాలంలో టీచింగు హాస్పిటలు స్థాయికి పెంచవలసిందని కోరి, ఈహాస్పిటల్, వైద్యవిధానంలో పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణ కేంద్రంగానూ, పరిశోధన కేంద్రంగానూ, పెంపొందించవలసిందిగా, ప్రభుత్వాన్ని అర్థించారు రంగరాయ మెడికల్ కాలేజీ, కేంద్ర ప్రభుత్వం నుంచి, రెండులక్షల గ్రాంటును పట్టేటట్టు యూనివర్సిటీ గ్రాంట్సుకమిషన్ తరిగ్రాంటులు మంజూరు చేసేటట్టుగనూ, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా డాక్టరు కృష్ణారావు ప్రభుత్వాన్ని కోరారు డాక్టరు పి యస్ రావు వందన సమర్పణ చేశారు.

కొలంబో పథకంలో భూటాన్‌కు భాగస్వామ్యం

న్యూఢిల్లీ ఆగస్టు 21 కొలంబో పథకంక్రిందచదువుచ్చే రాజ్యమండలిలో భూటాన్‌కు సభ్యత్వమివ్వవలసిందని భారతదేశం కోరబోతున్నట్లు ప్రధాన మంత్రి శ్రీనెహ్రూ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

మూడుమార్గాలలో జెట్ విమానాలు

ఎయిర్ లైన్స్ సంస జనరల్ మేనేజర్ వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 15 ఢిల్లీ బొంబాయి, ఢిల్లీ - కలకత్తా ఢిల్లీ - మద్రాసు మార్గాలలో 80 సీట్లుగల వాటిని కలిపిన జెట్ విమానాలను ప్రవేశపెట్టడానికి ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ వారు ఆలోచిస్తున్నట్లు ఆ సంస్థ జనరల్ మేనేజరు శ్రీ పి సి లాల్ నేడిక్కడ తెలిపారు జేశారు

పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నదని, ప్రభుత్వము ఆమోదించగానే, విమానాల కొనుగోలుకు ఆర్డర్లు జారీఅవుతాయని, 1963 ఆఖరు నాటికి విమానాలు రవాణా అవుతాయని శ్రీ లాల్ చెప్పారు

ఈ విమానాలవల్ల ఢిల్లీ నుంచి ఇతర నగరాలకు ప్రయాణకాలం తగ్గుతుందనీ, రవాణా ఖర్చులు కూడా బాగా తగ్గించవచ్చునని చెప్పారు ఈ జెట్ విమానాలు అయా మార్గాలలో నడిచినట్లయితే, ఆ మార్గాలలో ఇప్పుడున్న టికెట్ విమానాలను ఇతర మార్గాలకు వాడ్డించవచ్చునని శ్రీ లాల్ అన్నారు

హైదరాబాదు - విజయవాడ-విశాఖపట్నం మార్గంలో ప్రయాణికుల సంఖ్య ఎక్కువయితేనే విమానాలు తరచుగా నడిపే ఏర్పాటు చేస్తామని శ్రీ లాల్ చెప్పారు.

పశ్చిమగోదావరిలో వరిపంట అభివృద్ధి

ఈ ఏడాది అదనంగా లక్ష ఎకరాలలో

ఏలూరు, ఆగస్టు 16: పశ్చిమ గోదావరిజిల్లాలో వరిపంట భూమి విస్తీర్ణం ద్వితీయ ప్రణాళిక ప్రారంభ సమయంలో 8 37 లక్షల ఎకరాలు కాగా, ఈ ఏడాది అధికార అంచనాల ప్రకారం, అది లక్ష ఎకరాలు అదనంగా పెరిగింది ఈ ఏడాది వరిపంట భూమి విస్తీర్ణం 9 32 లక్షల ఎకరాలని అంచనా వేశారు

ఢిల్లీలో భారత రెడ్‌క్రాస్ సంస్థ నూతన భవనానికి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఆగస్టు 14-న శంకుస్థాపనచేశారు ఇందు శ్రీ శిశువైద్య విభాగాలను, పశనాలయం, నర్సరీస్కూలును ఏర్పాటుచేస్తారు.

6% తగ్గకుండా బ్యాంకుల వడ్డీరేటు

స్వచ్ఛందంగా ఒకసమాధానానికిరావాలని బ్యాంకుల పాలకవర్గ తీర్మానం

బొంబాయి, ఆగస్టు 16 బ్యాంకులు ఇచ్చే అప్పులపై సాలుసరివడ్డీ రేటు 6 శాతానికి తగ్గకుండా వుండేట్లు బ్యాంకులు స్వచ్ఛందంగా ఒక వప్పందం కుదుర్చుకోవాలని భారతీయ బ్యాంకులసంఘం పాలకవర్గం నేడు నిశ్చయించింది ఇందుకు అనుగుణంగా తగు ప్రయత్నం చేయాలని తీర్మానించింది

సమావేశానంతరం సంఘం అధ్యక్షులు శ్రీ తుల్సీదాస్ కిలాచంద్ విలేఖరులతో మాట్లాడుతూ విలేఖరులు రూపొందించాల్సి వుందన్నారు— ఎక్స్‌ఛేంజ్ బ్యాంకుల సంఘాన్ని కూడా సంప్రదించే నిర్ణయం అమలు జరిపిస్తామని చెప్పారు

ప్రస్తుతం అమల్లో వున్న వొప్పందం ప్రకారం వివిధరకాల డిపాజిట్లపై ఇచ్చే వడ్డీ గురించి ఏర్పాట్లు జరిగి వున్నవి బ్యాంకు అకౌంటులలో వచ్చిన చిక్కుల గురించి ఉద్యోగుల సంఘం విన్నపాలు తమకు చేరినవని తెలిపారు వచ్చే సమావేశంలో వీటిని ఇంకా పరిశీలిస్తామన్నారు వెలవ, వైద్య సౌకర్యాలు గురించిన ఏర్పాటు అప్పుడే అమలు లోకొచ్చునని తేలాల గురించే తేలాలని వివరించారు

పాకిస్థానీల బహిష్కరణ

భారత విధానంపై శ్రీ కిద్వాయ్ స్పష్టీకరణ

షిల్లాంగ్, ఆగస్టు 4 అస్సాం నుండి పాకిస్థానీయులు బహిష్కరం విదేశీయుల చట్టం క్రిందికి వచ్చే సమస్య అని భారతీయులు తెలిసి భారతనుండి మరొక దేశానికి వెళ్లగొట్టే సమస్య లేదని అస్సాం ప్రభుత్వ ప్రధాన, కార్యదర్శి, శ్రీ ఎస్ ఎస్ కిద్వాయ్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు

వారు ఇటీవల డక్కాలో జరిగిన ప్రధాన కార్యదర్శుల సమావేశంలో పాల్గొని వచ్చారు

న్యాయసమ్మతమైన ప్రయాణానుమతి పత్రాలు లేకుండా భారత్‌లో విదేశీయులెవరూ నివసించటానికి వీల్లేదని కోర్టు ఎవరినైతే విదేశీయులుగా తీర్మానిస్తుందో వారినే భారతప్రభుత్వం బహిష్కరిస్తుందని అట్టి పాకిస్థానీయులను ఎంతమందిని అస్సాం ప్రభుత్వం పాకిస్థాన్‌కు వెళ్లగొడుతుందో ఒక జాబితా నివ్వడానికి సిద్ధంగా లేదని వారు పాకిస్థాన్ అధికారులకు స్పష్టం చేశారు

వ్యోమగాముల ఆహార సమస్య తీరే ఉపాయం

మాస్కో ఆగస్టు 16 నెలలపాటు, సంవత్సరాలపాటు ఏకతాటికిగా వ్యోమనౌకలో వయనించే పరిశోధకులకు ఆహారంగా ఉపయోగపడే నిమిత్తం వ్యోమనౌకలలోనే మొక్కలు పెంచగలరని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీవార్తా పత్రిక "ప్రావ్దా" లో వ్రాసిన ఒక వ్యాసంలో శాస్త్రవేత్త శ్రీ వి సెమెంకో వెల్లడించారు సూర్యరశ్మి అపారంగా వుండగలదు కాబట్టి చిన్న మొక్కలైన బలమైన ఆహారంగా వినియోగపడగలవన్నారు

ఇతరగ్రహాలపై స్థావరం ఏర్పరచుకోడానికి మానవుడు ప్రయత్నించగలరనడంలో ఎట్టి సందేహంలేదని పేర్కొన్నారు కూడా

తూ. పాకిస్తాన్‌లో ఆర్థిక దస్థితి

భారత్‌కు ప్రజల వలసపై నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 16 తూర్పు పాకిస్తాన్‌లో ఆర్థిక స్థితిగతులు పరిగా లేకపోవటంవల్ల నిర్వచిస్తే కష్టతరమైన అదనపు ప్రజలు భారత్‌కు వలస రావడానికి ప్రధాన కారణమని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తర సమయంలో పేర్కొన్నారు

శ్రీ ఏ డి మణి ప్రశ్నకు సమాధానమిస్తూ పాకిస్తాన్‌లో మైనారిటీ వారలకు భద్రత లేకపోవడం గురించి పాకిస్తాన్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం సరళంగా చెప్పి వున్నదన్నారు.

ఇంకొక ప్రశ్నకు కరణాల్లు పువర వాసాఖామంత్రి శ్రీ ఎస్ కే ఖన్నా సమాధానమిస్తూ దాదాపు 10 వేలమంది సంతానులు తూర్పు పాకిస్తాన్‌నుంచి వలస పత్రాలు లేకుండాను, మరి ఐదారువేలమంది వలస పత్రాలతోనే పశ్చిమ బెంగాల్ చేరినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దనుంచి సమాచారం అందినదన్నారు

శ్రీ వాజ్‌పాయ్ ప్రశ్నకు జవాబిస్తూ కొందరికులు వీలైన వరకు లక్ష పంట తీసుకొని వస్తున్నట్లు చూచినా వని శ్రీ ఖన్నా చెప్పారు

చైనా-భారత్ వివాదంపై 22 న రాజ్యసభ చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 16 ప్రధాన లేవనెత్తిన ప్రతిపాదనపై రాజ్యసభ ఆగస్టు 22 న శేషిన లడాక్ పరిస్థితి ప్రత్యేకంగా ఉదహరిస్తూ చైనా-భారత్ సరిహద్దు వివాదంపై చర్చిస్తుందని తెలుస్తున్నది

సిర్పూరు మిల్లుల తగాదాలో త్రిపక్ష చర్చలు నిష్ఫలం

ఈ నెల 27 న మళ్లీ సమావేశం ఏర్పాటు.

హైదరాబాదు, ఆగస్టు 16 — సిర్పూర్ పేపర్ మిల్, సర్ సిల్క్ మిల్సు (సిర్పూర్) పాలకవర్గానికీ, కార్మికులకు మధ్యనున్న వివాదాన్ని పరిష్కరించుటకు గాను, కార్మిక మంత్రి ఏర్పాటు చేసిన ప్రభుత్వాధికారులు, పాలకవర్గ సభ్యులు, కార్మిక ప్రతినిధులతో కూడిన త్రైపాక్షిక సమావేశం నిరుపయోగమయింది.

బోనస్, తొలగింపు విషయాలలో తమ కోర్కెలను ఆమోదించాలని జూలై 25 నుంచి కార్మికులు ప్రారంభించిన నిరాహారదీక్ష మూలంగా రెండు మిల్లులలోను పాలకవర్గం పనిని నిలిపివేసింది మొత్తం రెండు మిల్లులలోను పని చేస్తున్న అయిదువేలమంది నిరుద్యోగులయ్యారు

జాలగు గంటలసేపు సమావేశం జరిగిన తరువాతి ఇరుపక్షాల మధ్య ప్రతిష్టంభన ఇంకా అలా కొనసాగుతూనే వున్నదని కార్మికమంత్రి శ్రీ గరుమూరి పత్రికావిలేఖరులకు తెలియజేశారు, ఆగస్టు 27 న తిరిగి సమావేశమవాలని నిశ్చయించారని ఆయన చెప్పారు.

రష్యన్ వ్యోమగాములకు ప్రధాని అభినందనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16 రష్యన్ వ్యోమగాముల విద్వత్తును అభినందిస్తూ నేడు ప్రధాని శ్రీ నెహ్రూ మాస్కో రేడియోకు సందేశాన్ని పంపారు

'ఇద్దరు వ్యోమగాములు ఒకే కాలంలో రోదసీ యాత్ర చేయగలగటం అద్భుత విషయం ఇది అంతరిక్ష ప్రయోగాలలో పురోభివృద్ధిని సూచిస్తున్నది ఇది వ్యోమగాములిద్దరికీ మాత్రమేగాక వారి రోదసీ యాత్రలను సులభసాధ్యం చేసిన రష్యన్ శాస్త్రానికి కూడా ఘనత చేకూరుస్తున్నది ఈ పరిస్థితులలో యుద్ధము నేది అసంభవం కాబట్టి ఈ పురోగమనం శాంతిస్థాపన లక్ష్యానికి దోహదమిస్తుందని నమ్ముతున్నాను వ్యోమగాములిద్దరికీ నా అభినందనలు' అని ప్రధాని తమ సందేశంలో పేర్కొన్నారు

ప్రపంచశాంతికి భారత్ నాయకత్వం

జపాన్ శాంతియాత్రికబృందం నాయకుని సూచన

అహమ్మదాబాద్, ఆగస్టు 16 ప్రపంచశాంతి పరిరక్షణకు నాయకత్వం వహించవలసినది భారతదేశమే అని జపాన్ శాంతి యాత్రికబృందం నాయకుడు కీయోగ వటానాబే నేడిక్కడ ఆన్నారు సహచరు సభ్యులగల తొబృందం హిరోషిమా నుండి బయలుదేరి అహ్మదాబాద్ వచ్చింది

బుద్ధుడు, గాంధీగారంటి మహాపురుషులు జన్మించిన భారతదేశానికి వచ్చామని అణుబాంబు అన్నారు భారతదేశ విదేశీయ యుద్ధీకరణకు పూనుకోవాలని రాజేంద్రప్రసాద్ కేసిన సూచన నాయన హర్షించారు

ప్రపంచాన్ని నాశనం చేయదగినన్ని బాంబులు అగ్రరాజ్యాలు రెండింటివద్ద ఉన్నాయని ఆయన అన్నారు

మానవాళి అంతా సమగ్ర నిరాయుధీకరణకై ముక్తకంఠంతో అర్థించాలని కూడ ఆయన అన్నారు.

డి. యం. కె. వాలంటీర్లకు శిక్షలు

74 మందికి నెలఖైదు

తిరుచి, ఆగస్టు 16 తాలూకా పోలీసు కార్యాలయం, కరేరీలను గత నెల 19 న పికెటింగ్ చేసిన డి యం కె వాలంటీర్లు 74 మందికి నెలరోజుల కఠిన శిక్షను ప్రత్యేక మేజస్ట్రేటు విధించారు

మధురలో అరవయి ఐదు మందిని ఇంకా నిర్బంధంలో వుంచాల్సిందిగా మధురలోని ఇద్దరు ప్రత్యేక మేజస్ట్రేట్లు ఆదేశించారు వీరి విచారణ రేపు సాగుతుంది

కోయంబత్తూరులో నేడు 84 మందికి నూజేపు నెలల కఠినశిక్ష విధించారు

తిరుచిరాపల్లిలో 59 మందికి రెండేసి నెలలు విధించారు

కాకతీయ వైద్య కళాశాల

వరంగల్లు కాలేజీకి కొత్త నామకరణం

(స్వకీయ విలేఖరి)

వరంగల్, ఆగస్టు 12: కాకతీయ వైద్య కళాశాల పాలకవర్గం విన్న జిల్లా కలెక్టరు శ్రీ వి శ్రీనివాసాచారి అధ్యక్షతన సమావేశమై "కాకతీయ మెడికల్ కాలేజీ" అని నామకరణం చేశారు.

కాకతీయ సంఘాధ్యక్షులు శ్రీ టి. హనుమగ్రీవాచారి, వరంగల్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పింగిళి ధర్మారెడ్డి, వరంగల్ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి ఉమారెడ్డి గార్లను కార్యనిర్వాహక వర్గంలోనికి ఎన్నుకున్నారు. శ్రీ పెండెం శ్రీనివాసరావును పాలకవర్గ సభ్యుడుగా ఎన్నుకున్నారు వర్గం పేట కాసన సభ్యుడు శ్రీ వి వెంకటేశ్వరరావు గారు, యం యల్ సి. పి వరప్రసాదరావు గారిని పాలకవర్గంలోనికి తీసికోవాలన్న ప్రతిపాదనను ఆయన కరీంనగర్ జిల్లాకు చెందిన వారని శ్రీ హనుమగ్రీవాచారి అధ్యక్షులవారు తెలియపరచినందున త్రోసివేశారు

ఇతర వివిధ సమస్యల చర్చానంతరం సమావేశం వాయిదాపడింది అంతకు పూర్వం కార్యదర్శి, ప్రిన్సిపాల్ అయిన శ్రీ లక్ష్మీనారాయణగారు కాలేజీ నిర్వహణ, మౌలిక భవననిర్మాణ వ్యయవివరాలు, ఆర్థికపరిస్థితి మొదలగు అంశాలమీద కార్యదర్శులకు సంగ్రహంగా వివరించారు సభ్యులకు సంగ్రహంగా విడివిడిగా పంపబడిన ప్రశ్నలకు ప్రత్యుత్తరాలు లిఖితపూర్వకంగా అందినవి కార్యదర్శి సందేహనివృత్తితో సమావేశం ముగిసింది

సరిహద్దు ప్రజల స్వేచ్ఛ రద్దు

చైనా-నేపాల్ వప్పందం

ఖట్మండు ఆగస్టు 16 ఘర్షణలు జరిగే కొంత మేరవరకు తమవుల చేత, వ్యవసాయం, తిరిగిరా వృత్తులు సాగించుకోవడానికి సరిహద్దులోని ప్రజలకు ఇంతవరకు వుంటున్న స్వేచ్ఛను రద్దు చేయాలని చైనా, నేపాల్ మొన్న చేసుకున్న వప్పందం ప్రకారం అంగీకరించాయి ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వం, పరస్పరం గుర్తించి గౌరవించాలన్న సూత్రాలకు కట్టుబడి ఈ నిర్ణయం జరిగిందని, సరిహద్దు ప్రజలు ఉభయుల మధ్య స్నేహ సంబంధాలు ఇందువల్ల, వృద్ధికొనబడని వప్పందంలో పేర్కొన్నారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 23

APPLICATIONS [illegible] for [illegible] posts from Indian citizens and persons of Indian origin migrated from Pakistan with intention of permanently settling in India subjects of Sikkim or State of Pondicherry and subjects of Nepal subject to issue of certificate of eligibility in their favour Age limits relaxable for Govt. servants except where otherwise specified. Upper age limits relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and up to 45 years for displaced persons from Pakistan. No relaxation for others, save in exceptional circumstances, and will in no case be relaxed beyond a limit of three years Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission Post Box No 186 New Delhi. Request for forms must specify name of post and should be accompanied by self addressed unstamped envelope for each post, at least of size 9" x 4" indicating thereon name of posts for which forms are required. Closing date for receipt of application with treasury receipt or Crossed Indian Postal Order for Rs 1 50 nP (Rs 1 87 nP for Scheduled Castes and Scheduled Tribes) the 17th September 1962 (1st October 1962 for applicants from abroad). Commission may remit genuinely indigent and bonafide displaced persons fee Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy If required, candidates must appear for personal interview

1 One Assistant Director (Vaccination) at the Central Research Institute Kasauli, Ministry of Health Post temporary but likely to continue Pay Rs 700—40—1 100—50|2—1,250 Private practice of any kind will not be allowed Higher initial pay to specially qualified and experienced candidate Age 40 years and below Qualifications Essential (i) A Medical qualification included in the First or Second Schedule or Part II of Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956 (Holders of educational qualifications included in Part II of Third Schedule should also fulfil the conditions laid down in Section 13(3) of the Act) (ii) Post-graduate Degree or Diploma in Pathology or Bacteriology of a recognised University or Institution. (ii) About seven years standing in the profession including about five years experience in teaching or research in Virology or Bacteriology (iv) Experience of testing of vaccine and sera

2 One Central Tuberculosis Officer, Coal Mines Labour Welfare and Ministry of Health Post temporary but likely to continue on long term basis and be made permanent in due course. Pay Rs. 700—40—1100—50|2—1250 plus non-practising allowance of 25% of pay subject to a minimum of Rs. 150|- p.m. Private practice of any kind will not be allowed. Higher initial pay to specially qualified and experienced candidate Age 40 years and below Qualifications Essential (i) A Medical qualification included in the First or Second Schedule or Part II of Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act 1956. (Holders of qualifications included in Part II of Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act) (ii) Post-graduate qualification in Tuberculosis, e.g. T.D.D (iii) About seven years standing in the profession with about five years experience in diagnosis and treatment of chest diseases including Tuberculosis in T.B. Hospitals, T.B Clinics. (iv) Special experience of reading X-ray pictures and application of anti-Tuberculosis measures in a community

3 One Animal Husbandry Officer (Farms) in the Indian Council of Agricultural Research. Post temporary but likely to continue indefinitely Other things being equal, Scheduled Castes|Tribes candidate preferred Pay Rs 400—40—800—50—950 Higher initial pay to specially qualified and experienced candidate. Age 40 years and below Qualifications. Essential (i) A Degree or Diploma in Veterinary Science or Degree in Agriculture or Dairying of a recognised University|Institution. (ii) Post graduate training in Animal Husbandry (iii) About five years practical experience of working at a Government or recognised Cattle Breeding Farm.

4 One Research Officer, Plant Pathology for the Central Rice Research Institute Post temporary but likely to continue during Third Plan period. Post reserved for Scheduled Castes|Tribes candidate if such suitable candidate is available otherwise treated unreserved Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830 — 35 — 900 Higher initial pay to specially qualified and experienced candidate Age 35 years and below Qualifications Essential (i) M Sc. in Botany or Agriculture with specialisation in Plant Pathology of recognised University (or) Associateship of I.A.R.I. in Mycology and Plant Pathology or equivalent qualification. (ii) At least two years experience in Plant Pathological research.

5. One Research Officer Wood Anatomy Branch, Forest Research Institute and Colleges, Dehra Dun. Post permanent but appointment will be made on temporary basis. Pay: Rs 350—25—500—30—590—EB—30—800—EB—30—830— 35 — 900 Higher initial pay to specially qualified and experienced candidate Age 35 years and below Qualifications: Essential (i) Master's degree in Botany with Plant Anatomy as special subject of recognised University or equivalent. (ii) About three years special training in Plant Anatomy (or) about five years service as a gazetted Forest Officer

6 Two Senior Inspecting Officers in the Loco Coal Inspection Organisation Eastern Railway Ministry of Railways Posts temporary but likely to become permanent. Pay Rs 700 — 40 — 1100 — 50|2 — 1300 Higher initial pay to specially qualified and experienced candidates. Age 40 years and below Qualifications: Essential: (i) Degree in Mining Engineering from a recognised University or Diploma in Mining Engineering from the Indian School of Mines Dhanbad or equivalent qualification. (ii) First class Colliery Manager's Certificate of Competency (iii) At least three years experience

7 One Shipping Coordination Officer Department of Transport, Ministry of Transport & Communications. Post temporary and likely to continue indefinitely Post reserved for Scheduled Castes|Tribes candidate if no such suitable candidate available will be treated as unreserved. Pay: Rs 1000—50—1400 Higher initial pay to specially qualified and experienced candidate up to five advance increments. Age 40 years and below Qualifications: Essential: (i) Degree in Arts, Science Commerce or Law of a recognised University (ii) About ten years experience in all branches of liner trade with liner companies (iii) Intimate knowledge of overseas trade with Indian with special reference to the conference method of working and coordinating shipments through forwarding agency.

8. Two Mechanical Engineers (Senior) for the Geological Survey of India, Ministry of Mines & Fuel Posts temporary but likely to continue indefinitely Pay: Rs. 700—40—1100—50|2—1250 Higher initial pay to specially qualified and experienced candidates Age: 40 years and below Qualifications Essential: (i) Degree in Mechanical Engineering of recognised University or equivalent. (ii) About five years experience as Mechanical Engineer in a responsible position in a workship of repute.

9. One Director of Agriculture Dandakaranya Project, Ministry of Works, Housing & Supply (Department of Rehabilitation) Post temporary but likely to continue for three years Pay Rs 1100—50—1400 plus Project Allowance of Rs 125|- p.m. for the pay range of Rs. 801 to Rs. 1300|- and Rs. 150|- for range of Rs. 1301 to Rs. 1649|-. Higher initial pay to specially qualified and experienced candidate Age 45 years and below. Qualifications Essential (i) Master's degree in any branch of Agricultural Science of a recognised University or equivalent (or) Associateship of I.A.R.I. in any branch of Agricultural Science. (ii) About ten years experience in a responsible capacity in formulation and implementation of schemes relating to agriculture horticultural development, extension, soil conservation, farm management etc. (OR) (i) Degree in Agriculture from a recognised University (ii) About fifteen years experience in a responsible capacity in formulation and implementation of schemes relating to agriculture, horticultural development extension, soil conservation farm management, etc.

10 Two Assistant Mineral Technologists (Physical Analysis), Indian Bureau of Mines, Ministry of Mines & Fuel. Posts temporary, but likely to continue indefinitely, One post reserved for Scheduled Castes candidate if such suitable candidate is available otherwise both posts treated unreserved Pay. Rs 400—40—800—50—950 Higher initial pay to specially qualified and experienced candidates. Age 35 years and below Qualifications: Essential (i) M Sc. in Physics of recognised University or equivalent. (ii) About three years' experience in the Physical testing of minerals or mineral utilisation or spectroscopy (iii) Experience in X ray spectrography

11 Two Deputy Legal Advisers to the Govt. of India, Department of Legal Affairs, Ministry of Law. Posts temporary but likely to continue indefinitely Pay Rs. 1100—50—1300—60—1600 Higher initial pay to specially qualified and experienced candidates. Age: Between 35 and 45 years. Qualifications Essential (a) An officer of the State Judicial Service for a period of not less than ten years, or (b) A person who has held a superior post in the legal department of a State for a period of not less than five years or (c) A Central Government servant who has had experience in legal affairs for not less than ten years or (d) An Advocate of a High Court who has practised as such for at least ten years or (e) An Attorney of the High Court of Bombay or Calcutta who has practised as such for at least eight years.

CORRIGENDUM.

Assistant Grade Examination, 1962. In partial modification of the Commission's advertisement No 17 relating to the Assistant Grade Examination 1962 published on 28th April 1962 as subsequently amended by Corrigendum dated 12th May 1962 it is hereby notified for general information that the examination will commence on 28th December 1962 as originally notified Other conditions remain unchanged. DA-820(20)62.

రైల్లో ప్రయాణిస్తున్న పోలీసుపై రివాల్వర్ కాల్పులు: కత్తిపోట్లు

—బందిపోట్ల దురంతం

ఆగ్రా, ఆగస్టు 16 బాబూరాం అనే ఆగ్రా పోలీసు హెడ్ కానిస్టేబుల్ పై గత మంగళవారంనాడు ఇరువురు గుండెలు దాడిచేశారు ఈ దాడి బాబూరాం తన కుమార్తెతో మూడవ తరగతి పెట్టెలో ప్రయాణం చేసుండగా జరిగింది తూటా గాయాలతోనూ, కత్తి గాయాలతోనూ ప్రస్తుతం హాస్పిటల్‌లోఉన్న బాబూరాం పరిస్థితి తీవ్రంగాఉంది

హీరాంగాంవో స్టేషన్‌వద్ద పెట్టెలో బాబూరాం, ఆయన కుమార్తె మాత్రమే ఉన్న సమయంలో ఇరువురు వ్యక్తులు లోనికొచ్చారు బండి బయలుదేరిన తరువాత వారిలో ఒకడు కారిడార్‌ను మరొకడు కత్తి నీళ్ళుతిప్పించి కుమార్తె వగలు వలిచి యిస్తిం పవలసిందని బాబూరాంను బెదిరించారు అంగుళు బాబూరాం అంగీకరించకపోగా ఒక దెబ్బపై రివాల్వర్ పేల్చి తొమ్మిదు గాయపరచారు. రెండవవ్యక్తి కత్తితో మీదపడ్డాడు బాబూరాం ఎలాగో అలా తట్టుకొని దుండగులలో ఒకడిని క్రిందికి త్రోశాడు. రెండవ వ్యక్తి క్రిందికి దూకాడు తుండ్లా స్టేషన్‌లో బాబూరాం పోలీసులకు రిపోర్టు యిచ్చాడు ఆ తరువాత అతణ్ణి ఆగ్రా వైద్యశాలలో చేర్చారు

దుండగులను హీరాంగాంలో స్టేషన్‌లో రైల్వేపోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

రైలుగేట్లవద్ద ప్రమాదాల నివారణ

కొత్త ఏర్పాట్లగురించి రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 16 మనిషి కాపలా లేని రైలుగేట్లవద్ద ఆగ్రహ అని హెచ్చరించే బోర్డులు పెట్టేటట్లు రాష్ట్రాలకు సూచించినట్లు రైల్వేప్రభుత్వాలకు సూచించే కేంద్రాలలో కలిసి వుండాలని మరొకటి సూచించారు.

ఎస్ వి. రామస్వామి నేడు లోక్ సభలో తెలిపారు

రైళ్లు లారీలు మొదలైనవి ఢీకొనే ప్రమాదాలను నివారించటానికి ఈమధ్యనే రోడ్డుడగలదని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు

పశ్చిమ హుకుంసింగ్ ఈరైలుగేట్లు వద్ద జరుగుతున్న ప్రమాదాలను గురించి ప్రస్తావించి, అమెరికా మొదలైన పాశ్చాత్యదేశాలలో వలె మనదేశంలో కూడా రోడ్డుపై ప్రయాణించే కార్లకు లనీ ఇటువంటి గేట్ల దగ్గరకు చేరినప్పుడు పూర్తిగా ఆగిపోయే ఏర్పాటు ఎందుకు చేయరాదని అన్నారు దాని మీదట మంత్రి పెట్టిపరం తెలియజేశారు అంతేకుండు కొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా, మనదేశంలో ఇటువంటి గేట్లు 19000 వున్నవనీ, పశువులకు దాగలుగా వున్నవాటిని ఇలనులో చేర్చలేదనీ, ఇన్నిచోట్ల మనిషి కాపలా వుంచటం సాధ్యమూ, కర్తవ్యమూ కూడా కాదనీ మంత్రి అన్నారు

బొగ్గు ఉత్పత్తి, రవాణా సమస్యల సమన్వయం

యంత్రాంగం ఏర్పాటుకు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 14: బొగ్గు ఉత్పత్తి, రవాణాలను అధికంగా సమన్వయపరచటానికి తీసుకోవలసియున్

గంటల పంచాంగం

శ్రీశుభకృత్సామవత్సరం శ్రావణ శుక్ల తదియ 1962 సం॥ ఆగస్టు 18 శనివారం శుక్ల తదియ సా 3 29, పూర్వాభాద్ర ఉ 8 33, వర్జ్యం సా 5-9 ల 6 35 కు

శుక్ల చవితి ఆగస్టు 19 ఆదివారం ఉ॥ చవితి సా 12-14, ఉత్తరాభాద్ర ఉ॥ 6-3, రేవతి రా 3-48, వర్జ్యం సా 4-55 ల 6-22 కు

ఆంధ్రపత్రిక

ఒకటేయని యొవరించిన
పత్రికకు యుత్రియము తప్ప మరియొక్క పత్రికలు కొనుట పని పేయుటకిని
పత్రికాముఖము పరమపత్రికముఖము శ్రేష్ఠమ్
(మహాభారతము)

శ్రీశుభకృత్సామవత్సరం శ్రావణ శుక్ల తదియ శనివారం

పశ్చిమఇరియన్ సమస్యా పరిష్కారం

పదమూడు ఏళ్ళకు ఇప్పటికి పశ్చిమఇరియన్ సమస్య పరిష్కారమైంది. ఇందుకు సమితి కార్యదర్శి శ్రీ థాంట్‌ను, అమెరికా రాజకీయవేత్త శ్రీఎల్స్‌వర్త్ బంకర్‌ను ముఖ్యంగా అభినందించవలసివుంది. ఇక ఇండోనీషియా, నెథర్‌లాండ్సులలో, ఇండోనీషియా ఎప్పుడూ ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోడానికి సంసిద్ధతను ప్రకటిస్తూనేవున్నా, నెథర్‌లాండ్సుమాత్రం, పశ్చిమ ఇరియన్‌లో పాపువాన్‌ల సంరక్షణ, అభివృద్ధి అంతా తన బాధ్యత అయినట్లు ఈ తగాదాను పెంచుతూవచ్చింది. అట్లా కానిపక్షంలో ఈ తగాదా ఎప్పుడో పరిష్కారమై, ఇండోనీషియా ఏకీకరణకు ఎప్పుడో దారితీసి వుండవలసింది కాని పాపువాన్‌ల సంరక్షణ తనవల్ల పొగడన్న విషయం గ్రహించడానికి నెథర్‌లాండ్సుకు ముఖ్యంగా ఆదేశం ప్రధాన మంత్రికి ఇంతకాలం పట్టింది.

ఇప్పుడు ఈ సమస్య ఇట్లా పరిష్కారం కావడంలో వున్న అసలు రహస్యం వేరే వుంది. ఒకప్పుడు పశ్చిమ రాజ్యాలు, ఆగ్నేయ ఆసియాలో తమ హక్కుల రక్షణకు ఈ పశ్చిమ ఇరియన్ తమ చేతుల్లో వుండటం అవసరం అనుకున్నాయి అందుకే, ఈ తగాదా బైటికి పొక్కుతూ వచ్చినప్పుడల్లా, ఆస్ట్రేలియాను లేవకొట్టి, తనకు సమ్మతం కానిదే ఈ సమస్య పరిష్కారం కావడానికి వీలు లేదని చెప్పిస్తూ వచ్చాయి ఆ తర్వాత, ఈ తగాదాను పెంచి నందువల్ల, ఈ పశ్చిమ ఇరియన్ కోసం ఇండోనీషియాను వ్యతిరేకం చేసుకున్నందువల్ల ఏమీ లాభం లేదని, ఇట్టి ఎత్తులవల్ల ఆగ్నేయ ఆసియాలోని తమ యోగక్షేమాలు సురక్షితం కావని పశ్చిమ రాజ్యాలు గ్రహించి, ఇప్పుడు ఈ ఒప్పందానికి సిద్ధపడ్డాయి. ముఖ్యంగా అమెరికాలో ఇట్టి ఆలోచన బలిసినందువల్ల, తిక్కిన రాజ్యాలు ఏమి చేద్దామనుకున్నా, సాగిరాలేదు అందువల్లనే ఇప్పుడు ఈ ఒప్పందం కుదిరింది ఇందుకు సమితి కృషి, సమితి కార్యదర్శి కృషి కూడా తోడ్పడ్డాయి.

ఇప్పుడు కుదిరిన ఒప్పందం మూలంగా ఇండోనీషియా ఏకీకరణం దాదాపుగా పూర్తి అయింది. డా॥ సుకర్ణో తలపెట్టిన మహాకార్యక్రమం ఇట్లా అన్ని వర్గాలకు, దేశాలకు, ఆనందం కల్గించేవిధంగా పొగివచ్చింది. డా॥ సుకర్ణో పశ్చిమఇరియన్‌లో సేనలను దింపకుండావుంటే బాగుండేదని వాదించేవారు కొందరు వుంటారు కాని ఆయన అప్పుడు అట్లా చేసివుండని పక్షంలో, ఈ సమస్యను గురించి ఇండోనీషియన్‌ల పట్టుదల ఎంతటిదో, ఆ యా దేశాలకుగాని, సమితికిగాని అర్థం అయ్యేది కాదు. అంతేగాక ఇండోనీషియాను ఈ కృషిలో ఎన్ని దేశాలు బలపరుస్తున్నదీకూడ తేటతెల్లం అయ్యేది కాదు ఇప్పుడు ఈ విషయంలో నెథర్‌లాండ్సు వైఖరియేమి, నెథర్‌లాండ్సు స్నేహితులు వైఖరియేమి మారడానికి ఇదికూడ ఒక కారణమేనని మనం గ్రహిస్తే ఈ విషయంలో డా॥ సుకర్ణో ప్రదర్శించిన నయవేత్తృత్వం ఎంతటిదో అర్థం అవుతుంది

ఈ కుదిరిన ఒప్పందంవల్ల కొంతకాలం పశ్చిమ ఇరియన్ సమితి ఏలుబడిలో వుండవలసి వుంది అయితే 1963 తర్వాత, సమితి పరిపాలకులు, తమకు అట్లా చేయడం మంచిదని తోస్తే, పశ్చిమ ఇరియన్ పరిపాలనను ఇండోనీషియాకు పూర్తిగా అప్పగించివేయవచ్చు ఇదిగాక అక్కడ పాపువాన్‌లు ఇండోనీషియాలో చేరుతారో, చేరరో తేల్చుకోడానికి 1969లో జనవాక్యాన్ని జరిపించడానికి కూడ ఇండోనీషియా ఆమోదించింది అంటే, ఈ ఒప్పందం కోసం, తాను పూర్వం పెట్టిన కొన్ని ముఖ్యమైన షరతులను ఇండోనీషియా వదులుకుంది పూర్వం పశ్చిమఇరియన్ పరిపాలనను సూత్రప్రాయంగానైనా తనపరం చేయాలని ఇండోనీషియా కోరుతూ వచ్చింది ఇప్పుడు తాత్కాలికంగా సమితి పరిపాలనకు ఆమోదించింది

ఈ పరిపాలన ధర్మకర్తృత్వం వంటిదికాదు సమితి స్వయంగా ఈ ప్రాంతాన్ని తన క్రింద వుంచుకు పాలిస్తుంది ఏదేశానికో ఆ పరిపాలనా బాధ్యతను అప్పగించదు. నానాజాతి సమితి తాలూకు ధర్మకర్తృత్వపు ఏర్పాట్లలోవున్న దోషాలు తిరిగి ఇక్కడ తల ఎత్తకుండా సమితి ఈ పనిచేయడం బాగుంది. ఇది నెథర్‌లాండ్సుకుకూడా తృప్తికరమైన ఏర్పాటు కావడం గమనార్హం.

పశ్చిమఇరియన్‌లో పరిపాలన సాగిస్తూ, శాంతిభద్రతలను కాపాడడానికి సమితి కొంత సైన్యాన్ని భారతదేశంనుండి కోరవచ్చునని తెలుస్తున్నది ఇందుకు వెయ్యిమంది సైనికులు సరిపోగలరనికూడా అంచనా వేస్తున్నారు ఈ సైన్యం కాంగోలో లాగా తీవ్రసైనికవాదులతో వ్యవహరించవలసిన అవసరంవుండదు పూర్వం మనం ఒక్కొక్కచోటికి సమితికోరికను మన్నించి సైన్యాన్ని పంపించామంటే ఏ యుద్ధవిరమణను సరిచూడడానికో పంపిస్తూ వచ్చాము. ఇప్పుడు పట్టి పోలీసు పని చెయ్యడంకోసం మాత్రమే పంపించవలసివుంటుంది అందుకు నిజంగా సైన్యాన్ని పంపించవలసిన అవసరంలేదు ఆయా రాష్ట్రాలలోని పోలీసు రిజర్వు బలంలోంచి, స్పెషల్ పోలీసు బలంలోంచి, భటులను ఏరి పంపించవచ్చు పైగా ఈబలగాని కయ్యేఖర్చుల విషయంలో కాంగోలోలాగా పేచీలులేవు ఇండోనీషియా, నెథర్‌లాండ్సు సమితి తాత్కాలిక పరిపాలన తాలూకు అన్నిఖర్చులను చెరిసగంగా భరించడానికి అంగీకరించాయి. అందువల్ల, సమితి కోరితే మనం ఈమాత్రపు సహాయం చెయ్యడానికి అభ్యంతరం వుండవలసిన అవసరం కన్పించడంలేదు.

స్త్రీలకు ప్రత్యేక కళాశాలలు

విజయవాడలో, కొత్తగా స్థాపించబడిన స్టెల్లా మేరీ స్త్రీల కళాశాలకు సమసీయమైన ప్రత్యేకతలు కొన్ని వున్నాయి రాష్ట్రం మొత్తం మీద అన్ని రంగాలలోను ప్రసిద్ధిచెందిన కృష్ణా జిల్లాలో ఇదే ప్రప్రథమంగా ఏర్పడిన స్త్రీల కళాశాల అందులోని అది పౌరులు కళాశాల, ద్వారానూ, ఫ్రాన్సిస్కియన్ సిస్టర్సు సంస్థ సహకారంతోను స్వచ్ఛందంగా ఏర్పడిన మహిళా విద్యాసంస్థ; ఈ కళాశాల స్థాపనతో ఒక్క శ్రీకాకుళంజిల్లాను మినహాయిస్తే, విశాఖనుంచి గుంటూరు జిల్లావరకు కోస్తా జిల్లాలన్నింటిలోను మహిళా కళాశాలలు ప్రత్యేకంగా ఏర్పడిపోయాయి. రాయలసీమలోను, హైదరాబాదులోను మరికొన్ని వున్నాయి. రాష్ట్రంలో మిగిలిన జిల్లాలలో కూడా ఇదేవిధంగా జిల్లాకొక మహిళా కళాశాల ఏర్పడవలసిన అవసరం ఎంతైనా వుంది అందుకు స్థానికంగావుండే పెద్దలు గట్టిగా ప్రయత్నిస్తే, ప్రభుత్వం కూడా విధిగా తగిన సహాయం చేస్తుందనడానికి, ఇంతవరకు ఏర్పడిన మహిళాకళాశాలల చరిత్ర నిదర్శనంగా వుంది

కృష్ణాజిల్లాకు సంబంధించినంతవరకు ఇదొక అదృష్టమనే చెప్పాలి పూర్వం బందరులో నోబుల్ కళాశాల స్థాపన ఆ ఒక్కజిల్లాకే గాక, దాని పరిసర ప్రాంతాలన్నింటికి కొత్త చైతన్యాన్ని తెచ్చింది. ఇక ఇప్పుడు విజయవాడలో లయోలా కళాశాల మాత్రమే కాక, మేరీ స్టెల్లా స్త్రీల కళాశాల స్థాపనవల్ల ఈ ప్రాంతం చరిత్రలో నవశకం ప్రారంభం కాగలదని విశ్వసించవచ్చు

చైతన్యవంతమైన సమాజానికి మహిళలలో విద్యాభివృద్ధి అవసరమని, వారికి ప్రత్యేకంగా విద్యాసంస్థలు, ప్రత్యేకమైన పాఠ్యక్రమం వుండాలనిఅందరూ అంగీకరిస్తున్నారు. కాని ఆచరణలో అందరకు తగినకృషి అటు కేంద్రప్రభుత్వం ద్వారాకాని, ఇటు రాష్ట్రప్రభుత్వం ద్వారాకాని జరగడంలేదు. సభాపీఠికల నుంచి స్వంత అభిప్రాయాలను వెల్లడించే మంత్రులు, వాటిని తాము మనసారా విశ్వసిస్తున్నప్పుడు, వాస్తవరూపమిచ్చి ప్రభుత్వ విధానంగా ఎందుకు ఆచరణలోకి తీసుకురారో బోధపడదు. మహిళా విద్యాభివృద్ధికి అవసరమైన కనీసపు కళాశాలలు ఇప్పుడు మనరాష్ట్రంలో ఏర్పడి వున్నాయి. మహిళలకు అవసరమైన ప్రత్యేక పాఠ్యక్రమం సెకండరీ సాయినుంచి ప్రత్యేక విద్యాసంస్థల స్థాపనకు మన రాష్ట్రప్రభుత్వం ఇక ప్రయత్నించడం మంచిది



ఇదిగో చూడండి! చంద్రుడిరూపం మారిపోయింది.

రాజస్థాన్ కాంగ్రెస్ వ్యవహారాలు

దర్యాప్తుకు మళ్ళీ ఒక ట్రిబ్యునల్ నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 15. రాజస్థాన్ కాంగ్రెస్ వర్గుల పార్టీ ప్రతికూల కార్యకలాపాలను గురించి శ్రీ ఇందూభాయ్ జేశాయ్ సమర్పించిన విశేషిక అభియోగాలు, మళ్ళీ దర్యాప్తు జరిపేందుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఒక ట్రిబ్యునల్ నియామించవచ్చునని తెలిసింది

ఇది ఇట్లావుండగా, క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించాడని శ్రీ జేశాయ్ నివేదికలో ఆరోపించబడిన శ్రీ కుంభారాయ్ ఆర్యా క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరుకావలసిందిగా కాంగ్రెస్‌లో తనకు గల పదవు లన్నింటికీ రాజీనామా ఇచ్చినట కూడా తెలిసింది

శ్రీ ఆర్యపై వచ్చిన ఆరోపణలను పూర్తి పరిశీలించ వేయాలనీ, అంగరక్షకుడొక్క దర్యాప్తు అవసరమనీ రాజస్థాన్ కాంగ్రెసు ప్రముఖులు అధిష్ఠానవర్గాన్ని కోరివున్నారు

కాగా, గత ఎన్నికలలో పార్టీ క్రమానికి విరుద్ధంగా తాము ప్రవర్తించినట్లు నిజమేనని పూర్వం ముఖ్యమంత్రిగా వుండిన శ్రీ జై నారాయణ్ వ్యాస్ స్పష్టంగా ఒప్పుకొన్నారనితెలిసింది అయితే ఆయన పైచర్య విషయంలో అధిష్ఠానవర్గం నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యాలయము, అధిష్ఠానవర్గం వారూ కూడా నేడు చెల్లడించలేదు

శ్రీ వ్యాస్ మరు 6 నిండ్లపాటు కాంగ్రెస్‌నుంచి బహిష్కరించారన్న వార్తను ఈ వర్గాలవారు ధృవపరిచినట్లు లేదు, ఖండించనూలేదు. శ్రీ వ్యాస్ మాత్రం తమకు అధిష్ఠాన వర్గంనుంచి ఎట్టి వర్తమానం రాలేదని అన్నారు.

శ్రీ ఆర్యపై ఏదైనా తీసుకొన్నా, అది న్యాయం అందరికీ సమానమైనదిగా వుండాలనే సిద్ధాంతాన్ని అనుసరించి వుంటుందని అధిష్ఠానవర్గానికి సన్నిహితులైనవారు అన్నారు

ఉత్తరాది భాషలలోకి త్యాగయ్య కీర్తనల తర్జుమా

ప్రయత్నిస్తున్నట్లు గోపాలరెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కెల్లూరు, ఆగస్టు 17 త్యాగరాజ కీర్తనలను ఇతర భాషలలోకి అనువదింపజేసి ఉత్తర హిందూస్థానములో వాటిని ప్రచారంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర సమాచార, రేడియో శాఖల మంత్రి బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడి అన్నారు.

ఫ్రెంచి ప్రెస్ క్లబ్బువారు నేటి వుదయం శ్రీ గోపాలరెడ్డి గౌరవార్థం అల్పాహారవిందు చేశారు జిల్లా జర్నలిస్టుల అసోసియేషన్‌వారూ, తర్కిసు జర్నలిస్టుల సంఘంవారూ, జిల్లా కలెక్టరు రాజగోపాలన్, సబ్ కలెక్టరు కృష్ణమూర్తి అరుణాచలం జమీన్ రైతు సబ్-ఎడిటరీ ఎస్. గోపాలకృష్ణయ్య మంత్రికి స్వాగతం చెప్పారు

శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ ప్రెస్ కౌన్సిల్ నిర్మాణం గురించి ఆలోచిస్తున్నామన్నారు పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వటం గురించి చెబుతూ, ముఖ్యమంత్రిగా నీ, ఇతర విచ్ఛిన్న ధోరణులనూ ప్రచారంచేసే పత్రికలకుమాత్రమే వాటిని ఇవ్వటం లేదన్నారు. కమ్యూనిస్టు పత్రికలకు కూడా ప్రకటనలు ఇస్తున్నామనీ దీనిని బట్టి ఈ విషయంలో పార్టీ విభేదాలు పాటించటంలేదనేది స్పష్టమనీ అన్నారు ఇప్పుడు ప్రకటనలు నూటికి ఎనభై భాగంతులు ఇంగ్లీషు పత్రికలకు, ముప్పైభాగంతులు దేశభాషా పత్రికలకు ఇస్తున్నారనీ, ఇకపై ఈ నిష్పత్తి నిరవై-నిరవై చేయటానికి తాము ప్రయత్నిస్తున్నారనీ చెప్పారు

కడపలో ఒక 20 కి॥ వా॥ రేడియో ప్రసార కేంద్రాన్ని, విశాఖపట్నంలో 10 కి॥ వా॥ ప్రసార కేంద్రాన్ని స్థాపించబోతున్నామన్నారు.

అహమ్మదాబాదు, ఆగస్టు 16 పాఠశాలల ఉపాధ్యాయుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు 'ఉపాధ్యాయుల సంక్షేమ జాతీయనిధి' నొకదానిని ఏర్పాటుచేసే పథకం ఒకటి కేంద్ర విద్యాశాఖ రూపొందించింది ఈ నిధి నిర్వహణకు ప్రభుత్వం నియమించిన సంఘం సెప్టెంబరు-రాష్ట్రపతి జన్మదినం-ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకోవటం జరగాలని, విద్యార్థులనుంచి, పౌరులనుంచి నిధి సేకరణ చేయాలని నేడు విజ్ఞప్తిచేసింది నుజరాత్‌లో వసూలయ్యేదానిలో 80 శాతం రాష్ట్రంలోనే వినియోగించి తితిమాదిని నిధికి అందజేస్తారు.

హిందూస్థాన్ శబ్దవేధి విమానాలకు ఇంజన్లు

రష్యాతో ఒడంబడిక చేసుకొన్నట్లు లోక్‌సభలో రక్షణమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 17 హిందూస్థాన్ విమాన నిర్మాణ కర్మాగారంలో తయారుచేసే 'శబ్దవేధి' విమానాలకు వలసిన ఇంజన్ల తయారీ విషయంలో సోవియట్ యూనియన్‌తో ఒక ఒడంబడిక చేసుకోవటమైందని రక్షణమంత్రి కృష్ణమేనన్ నేడు లోక్‌సభలో తెలియజేశారు

హిందుస్థాన్ ఫైటరీ (మార్కు II) విమానానికి ఈ ఇంజను బిగించబడతాయనీ, వీటితయారీ 1968-లో ప్రారంభం అవుతుందనీ అయన శ్రీ డి కె కర్మ అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పారు

ఆర్డియస్ ఇంజన్లు సర్వమూ చేయటానికి బ్రిటన్ మొదట అంగీకరించి, తర్వాత నిరాకరించినందువల్ల 'శబ్దవేధి' విమానాల తయారీ జాప్యమవుతుందా అని ఒకరు అడిగారు

-ముందు మార్కు I విమాన నిర్మాణం చివరి దశలు పూర్తి అవాలనీ, ఆ తర్వాతనే మార్కు II విమాన నిర్మాణం ప్రసక్తి వస్తుందనీ, కనుక బ్రిటిష్ కంపెనీ మాట తిప్పివేతవల్ల జాప్యం ఆయేదీ ఏమీ లేదనీ శ్రీ మీనన్ జవాబు చెప్పారు ఆర్డియస్ ఇంజన్ తయారీ విషయంలో బ్రిటిష్ కంపెనీ కార్యక్రమం ఎత్తుపడిందనీ, అది మనకు కొంచెం ఇబ్బంది కలిగించిందనీ మీనన్ దీనికిముందు చెప్పారు

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం సమస్య

జెనీవా సమావేశంలో బ్రిటిష్ అమెరికాల వైఖరి వివరణ

జెనీవా, ఆగస్టు 14 అణ్వస్త్ర ప్రయోగ పరీక్షల నిషేధపుటొప్పందాన్ని కుదుర్చుకోవాలని కోరుకోవడం లేదని రష్యా అమెరికాలు ఒకరి నొకరు నిందించుకున్నా, కుదుర్చుకోవాలన్న కోరికకు అనుగుణంగా అణ్వస్త్రాలు కలుపివేస్తున్నవని బ్రిటిష్ ప్రతినిధి శ్రీ శ్రీ జోసెఫ్ గాడ్బర్ నేడు 11 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశంలో చెప్పారు. పరీక్షలు కలుగొనడంలో జరిపిన పరిశోధనల తాజా ఫలితాలు సమావేశం ముందు ఉంచడానికి బ్రిటిష్, అమెరికన్ శాస్త్రవేత్తలు జెనీవాకు వచ్చివున్నారని తెలిపారు

"ఇంతకంటె మంచి సమాచారం రాగల దేమోనని పాశ్చాత్య రాజ్యాలు ఎదురుచూస్తున్నవి. క్రొత్త సాంకేతిక వివరాలు తెలిస్తే చెప్పవలసిందిగా రష్యన్లను అరిస్తున్నాను"

"అమెరికన్ ప్రతిపాదనలో అర్థమయిన విధంగా కొన్ని ముఖ్య మార్పులను చేశాం పాశ్చాత్యుల వైఖరి మారలేదని రష్యా చేస్తున్న ఆరోపణకు ఆధారం లేదు పైగా ఈ మార్పులు కూడా తటస్థ రాజ్యాల రాజీ పథకానికి దగ్గరలోనే ఉన్నవి"

"పరీక్షల నిషేధం తుదిశ్వాస విడియునంత కొద్ది స్థాయిలో వలయిన జరగడానికి రష్యా అంగీకరించకపోతే, ఇక పోమీ వీయున్నది ?"

అమెరికా ప్రతినిధి శ్రీ అర్థర్ టీన్ ఇలా అన్నారు

"తుదిశ్వాసకు రష్యాఆమోదించడం లేదంటే అర్థం రష్యా మ్యుంధాన్ని కోరడం లేదనే తన ఆయుధాలను పరీక్షించడం విలాసాన్ని ఉద్దేశం రష్యాకు లేదని స్పష్టమవుతున్నది.'

సోవియట్ ప్రథమ ఉప విదేశాంగ మంత్రి శ్రీ వాసిలీ కుజ్నెట్సోవ్ ఇలా ప్రసంగించారు :

"శ్రీ టీన్ చేసిన క్రొత్త ప్రతిపాదనలు మ్యుందానికి ప్రాతిపదిక కాజాలవు. తటస్థ రాజ్యాలు మార్చించిన రాజీ పథకం పూర్తిగా ఆమోదించదగినది దీనికి అమెరికా మ్యుం కోడం లేదంటే మ్యుందం కుదుర్చుకోవాలని లేదన్నమాట ప్రయోగ పరీక్షల నియంత్రణ విషయంలో కాళ్ళ చేతులు కట్టివేయించుకోవడానికి ఇష్టపడడంలేదని అర్థం"

"ప్రయోగ స్థలతనిఖీ అనేది తుది పెచ్చరికగా ఉన్నది కనుక ఈ పరిష్కారాలలో అమెరికా చేసిన ప్రతిపాదనలు ప్రాముఖ్యమివ్వదగినవి కావు"

"తనిఖీ పేరుతో గూఢచారి వర్తకాలు సాగించే పాళ్ళు దత్తం చేయడానికి రష్యా ఎన్నడూ మ్యుంకోదని అమెరికా గ్రహించాలి. అణ్వస్త్ర పరీక్షలు సాగిస్తే ప్రపంచ ప్రజలకు ఎంతో హానికరం కనుక వీటి నిలుపుదలపై మ్యుందం కుదుర్చుకునేందుకు ప్రయత్నాలు జరగాలి"

శ్రీ టీన్ ప్రసంగిస్తూ తటస్థ రాజ్యాల పథకాన్ని మ్యుందం నిరోధానికి సాధనంగా రష్యా వినియోగించుకుంటున్న దన్నారు తనిఖీ అనేది అవ్యవసంపై మాత్రమే జరగాలని, తటస్థుల పథకానికి రష్యా తప్పు అర్థం చెబుతున్న దన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి ఆరజో కాస్ట్రో మాట్లాడుతూ తటస్థుల పథకం మార్పులకు వీలైనదని, నిరాయుధీకరణపై కంట్రోలు ఉండాలన్న మాత్రాన్ని గుర్తిస్తున్నదని వివరించారు. పరస్పర విశ్వాసం ముఖ్యంగా కావలసి ఉన్నదన్నారు. కేవు, ఇతర మయితే ఎల్లుండి కూడా తర్క కొనసాగాలని స్వీడన్, అమెరికన్, మరి అధ్యక్షుడు లిద రూ అంగీకరించారు.

లోక్‌సభకు లోహియా పోటీ

ఉత్తర ప్రదేశ్‌నుంచి

అలహాబాదు, ఆగస్టు 16 ఉత్తర ప్రదేశ్‌లోని అల్మోరా నియోజకవర్గం నుంచి లోక్‌సభకు జరుగనున్న ఉప ఎన్నికలో సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రామమనోహర్ లోహియా పోటీచేస్తారని స్థానిక సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ధర్మవీర్ గోస్వామి నేడు విలేఖరులకు తెలిపారు ఈ నియోజక వర్గంనుంచి ఎన్నికైన మాలాగా హీరాలాల్ రహీ మాన్ మృతిచెందినందున ఈ ఉపఎన్నిక జరుగుతున్నది. శ్రీ లోహియా మీరాపూరు వెడుతూ గతరాత్రి ఇక్కడ జరిగిన సభలో ఇందుకు సమ్మతించారని శ్రీ గోస్వామి చెల్లడించారు.

లేఖలు

కాంగ్రెసువారి విధానాలు

ఆర్యా, ఇటీవల చిత్తూరుజిల్లాలో కాంగ్రెసు నాయకులు పగ్యాటిస్టు స్వతంత్రపార్టీ అభ్యర్థి నిరోధకపార్టీ కనక ఆ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే జిల్లాలో అభివృద్ధి పనులు జరుగవు అని చెప్పియున్నారు కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించిన నియోజకవర్గములలో తప్ప ఇతర నియోజకవర్గములలో అభివృద్ధి పనులు జరుగకపోతే దీని అర్థం ఆత్మ పతి పాతము కాదా! 1962 జనవరి ఎలక్షన్‌లో ప్రతి కాంగ్రెసు నాయకులు ఇటు వంటి కల్లిబొల్లి మాటలు చెప్పి మోసపుచ్చి గెలుపొందితే కదా పెత్తనము చలాయిస్తుంది ప్రతి నియోజకవర్గములో కాంగ్రెసువారు ప్రజాస్వామ్యపార్టీ అభ్యర్థులను ఓడగొట్టడమే తమ కర్తవ్యము అన్నట్టు ప్రవర్తించి ప్రజాస్వామ్య వ్యతిరేక పార్టీ అయిన కమ్యూనిస్టుపార్టీకి అధికశీట్లను సంపాదించుకోవడములో మారదర్శకమయినది కాంగ్రెసుపార్టి పైగా ఎలక్షనులకు ముందు ఒక్కటొక్కటి చెప్పకుండా అధికశిస్తును పెంచుతున్నారు ఈ అధికశిస్తును పెంచడము వీద రైతాంగముపై మరొక గొడ్డలి పెట్టు చిత్తూరు పార్లమెంటరీ ఉప ఎన్నికలో ఎన్నిరకాల విధానాలు అది అనుసరిస్తున్నదో చెప్పలేము పై విషయములను చిత్తూరు ప్రజలు గ్రహించి దేశప్రజలకు మార్గదర్శకులు కాగలరని ప్రార్థిస్తున్నారు.

ఎ సంజీవరెడ్డి,
(పార్వతీపుర కర్నూలుజిల్లా)

కమ్యూనిస్టుల అవకాశవాదం

ఆర్యా!

లోకసభకు చిత్తూరు నియోజకవర్గం నుంచి జరగబోయే ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని బలపర్చడానికి కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించుకొన్నది గడచిన సాధారణ ఎన్నికలలో యీపార్టీ, కాంగ్రెసుమళ్ళా స్వతంత్రపార్టీతో సమానంగానే తమప్రభావ శక్తి వుగాభావించి పోటీచేసిన విషయవిర్వివాదం. కాగా, నేడు తన దృష్టికి అభివృద్ధి నిరోధక పార్టీగా గోచరించే స్వతంత్రపార్టీవాయకుడైన ఆచార్య శ్రీయస్ జి రంగా పోటమికి తోడ్పడంద్వారా తామే అత్యంత అభ్యుదయ వారులమని కమ్యూనిస్టులు ప్రకటించుకోవచ్చు కాని నిష్పక్షిక పరిశీలకులకు ఇదొక పచ్చిఅవకాశవాదంగాను, కమ్యూనిస్టుల రాజకీయ అస్థిరత్వాన్ని, పార్టీ సిద్ధాంతాలమంటే వారి తిరోగమనానికి ప్రజల నిదర్శనంగాను అగుపించుచున్నదు. ఈ పార్టీ తమతీర్మానంలో "రంగాను రెండుపరికూడా వోడిపిలలో ఇతర కార్యకలాపములు కొనసాగాలి" అనే వదాన్నికూడా దీర్ఘించినది గత లేని వ్యక్తుల నాయకత్వము ఎంతేని ఎన్నికలో ప్రముఖప్రతిపక్ష నాయకులైన శ్రీరంగా, డాంగే, కృపలానీ, జాజ్ పాయ్ ప్రభృతులు వోడిపోవటంతో లోక సభలో ప్రతిపక్షం ఎంతటి విస్మయాస్థితిలో మున్నదో సర్వజనవిదితమే అయినపుడు బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజనీతి విశారదుడు, రైతుబాంధవుడు అని పేర్నొందిన శ్రీ రంగానంటి నాయకుల తిరిగిఎన్నిక గావటం సర్వజన సమ్మతమేగాక, ప్రతిపక్ష బలాన్ని తనంత పెంపొందింపజేస్తుంది ప్రజాస్వామ్యం ప్రగతిమార్గంలో నడవడానికి శాసనసభలో సమర్థవంతమైన ప్రతిపక్షం అవసరంలో నాదన కమ్యూనిస్టు సిద్ధాంతాలను సహితం వ్యతిరేకంగాలేదుకదా! అల్లాంటప్పుడు శ్రీ రంగా ఎన్నిక అభివృద్ధి నిరోధకం ఎల్లాఅవుతుందో కమ్యూనిస్టులకే తెలియాలి

ఒకవేళ కాంగ్రెసు బలపరచటంద్వారా నైనాసరే శ్రీ రంగానంటి నాయకులను వోడించడమే కమ్యూనిస్టుల చరమ లక్ష్యమైనచో ఆ పనివారు తెలాలి నియోజకవర్గంలో ఎందుకువెయ్యలేదు. అనిప్రశ్నిస్తే వారిచ్చే సమాధానం ఏమిటి? అందుకుఒక ఒకకారణం కనిపిస్తుంది. తెనాలిలో తమ పార్టీకి తగినంతబలం ఉండటంవల్ల, కాంగ్రెసు స్వతంత్రపార్టీ అభ్యర్థులచోట్ల విస్పష్టంగా చిలిపోయి తమ అభ్యర్థి గెలుపుకి సహాయపడతాయనే పరిపూర్ణవిశ్వాసం కమ్యూనిస్టులకు కలగడంతో వారు అక్కడతమ అభ్యర్థిని నిలబెట్టారు. కానిచిత్తూరులో వారికి చెప్పుకోదగ్గ బలం లేకపోవడంచేత యిటువంటి అవకాశం అక్కడదొరకదనే సమ్ముఖం కమ్యూనిస్టుపార్టికి జాగావిర్పడి ఈ పరిస్థితిలోవారు అక్కడ వివాదం అవలంబించారో తెలియని అయోమయ్యా మధ్యలో పడవేసింది చివరకు అభివృద్ధి నిరోధక పార్టీలను వోడించాలనే వివాదాన్ని అడ్డంపెట్టుకొని తత్వత్వంతో వీమాత్రం తీసిపోని కాంగ్రెసును గెలిపించడానికి నిర్ణయించుకొన్నారు. దీనినిబట్టి కాంగ్రెసూ కమ్యూనిస్టుపార్టీల తారతమ్యం నాకు మాత్రమేమి,, ఆచరణలో రెండుపార్టీలు ఒకటేనని వ్యతంత్రపార్టీ చేసేదనలోని సత్యంవేడు మరింత స్పష్టంగాను, కొట్టవచ్చినట్టుగాను కనిపిస్తున్న ఈ సందర్భంలో చిత్తూరు వోటర్లు అప్రమత్తులై యిటువంటి రాజకీయపు పెత్తుగదలను త్రుంచగలనని త్రి రంగా విజయానికి తోడ్పడవలసిందిగా కోరుతున్నాను.

(తటుకు) —కల్లూరి బ్రహ్మానందరావు

పంచాయతీలలో శాసనసభ్యులు

ఆర్యా! పంచాయతి సమితి, జిల్లా పరిషత్తులలో శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు అధికార పదవులు వలంకరించరాదని సిఫారసుచేస్తూ ఢిల్లీలో జరిగిన వివిధ రాష్ట్రాలు పాలక మండలమంత్రుల సమావేశములో తీర్మానము చేయటం ముదావహము. పరిపాలనా వికేంద్రీకరణ సూత్రము జయప్రదము కావాలంటే పంచాయతి సంస్థలలో ఇతర కార్యకలాపముల కొనసాగాలి" అనే వదాన్నికూడా దీర్ఘించినది గత లేని వ్యక్తుల నాయకత్వము ఎంతేని అవసరము పంచాయతీ రాజ్య నిర్మాణము ద్వారా సమాజములో విప్లవాత్మకమైన మార్పులను తెచ్చుటకుప్రయోగాలు జరుగుచున్న ఈ సంధి సమయములో స్థానిక సమస్యలు తీవ్రంగా తెలిసికొని, వాటి నివారణకు తగిన దీక్షతో అన్యతులు పనిచేయవలస్యుయుండును శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు పంచవర్షములోకొన్ని మాసములకొలదు శాసనిక్రాన కార్యక్రమములో నిమగ్నులై యుండుదురు. కనుక వీరు పంచాయతీరాజ్య కార్యక్రమములను విజయవంతముగా నిర్వహింప గలుగుట దుస్సాధ్యము పార్టీ మరియు కాంగ్రెసు కారణములచే వీరు శాసనసభా సమావేశములకు రాకున్నపుడు జిల్లా ప్రెసిడెంట్లకు గాని తదితరులకు గాని పార్టీ యివ్వలేకున్నారు అటువంటప్పుడు అధ్యక్షులు పరోక్షమున అధికారుల ధోరణికి మరి అడ్డు పుండదు. ఇంకొక విషయము శాసనసభ్యులుగా తీర్మానములు పుచ్చుకొంటు సమితి ప్రెసిడెంట్లుగాకూడ తీర్మానములు పుచ్చుకోడము జరుగుచున్నది ఒకేవ్యక్తి ఒకే వ్యవస్థ నుండి ఎక్కువలో రెండు తీర్మానములు పడయుట ప్రజాధనమును దుర్వినియోగపరచుటయే కనుక పరిపాలనను వికేంద్రీకరించి పంచాయతీరాజ్య స్థాపనలో మొదటి

రైల్వేల నిర్వహణలో అజాగ్రత్త, అలసత్వం

ప్రమాదాలపై లోక్‌సభలో తీవ్రవిమర్శ: నివారణ చర్యలపై మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 16

రైల్వేల నిర్వహణా విధానంపై విచారణ జరిపించాలని, రైలు ప్రయాణాలు క్షేమకరంగా సాగేటట్లు జాగ్రతవహించాలని నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు ఇటీవల జరిగిన రైలుప్రమాదాలపై మాట్లాడుతూ సూచించారు చర్చ పూర్తికాలేదు

'రైల్వేల నిర్వహణ చాలా అసమర్థంగా సాగుతోంది అని మూడు రోజులలో జరిగిన 15 ప్రమాదాలే రుజువు' కార్యాలయమని సభ్యులు తీవ్రంగా విమర్శించారు

ఆరంభంలో చర్చను ప్రారంభిస్తూ రైల్వేల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ రైలు ప్రమాదాలను నివారించడానికి వీలయినన్ని చెయ్యగలనని హామీనిస్తున్నాను' అన్నారు అయితే ప్రమాదాలు అంత తరచుగా జరుగుతున్నాయనే అభిప్రాయాన్ని కలిగించకూడదని చెప్పారు

1962 జూన్ 28 నుంచి ఆగస్టు 18 వరకు 15 రైలు ప్రమాదాలు జరిగాయి మొత్తం 74 మంది ప్రయాణీకులు చనిపోయారు, 162 మందికి గాయాలు తగిలాయి ఈ ప్రమాదాలగురించి రైల్వే మంత్రి ఒక వివరణ పత్రాన్ని సభవారికి సమర్పించారు

భద్రతకు ప్రత్యేక శాఖ ఏర్పాటు

అంధ్రప్రభుత్వం డా కె ఎల్ రావు (కాంగ్రెస్) మాట్లాడుతూ రైలు ప్రయాణం సుఖప్రదంగా, క్షేమంగా పాసజానికి భద్రతా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేకశాఖను ఏర్పాటు చేయడం చాలా అవసరమని సూచించారు.

సమస్యలు కలిగి లెవల్ క్రాసింగ్ వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కాపలాదారుని పరిమితి చేస్తూ పోస్టులు తగిలించాలని, గేటుకు మైలురాయి దూరంలో వుండగా, రెండు వుత్తర్వు రైలు బిగ్గరగా మోత వేయాలని శ్రీరావు కోరారు.

శ్రీ కె. హనుమంతయ్య (కాంగ్రెస్ మైసూరు) ప్రతివారూ రైల్వేమంత్రిని సమస్యలకు ప్రమాదాలకు బాధ్యులుగా చేస్తున్నారని, అయితే రైల్వే మంత్రి మాత్రం ఇందుకు బాధ్యుడు కాదని తెలియజేశారు. పాత్రుల కోసం పోరాడటానికి ముందుకువస్తారే గాని, కార్యాచరణకు సరిగా మసలుకోరని శ్రీ హనుమంతయ్య విమర్శించారు.

శ్రీ ఎం. కె. కె (కాంగ్రెస్ మైసూరు) రైల్వే నిర్వహణపై విచారణ జరిపించాలని సూచనను అంగీకరించారు ప్రమాదాలకు కారణాలను కనుగొనటకు పరిశోధనశాఖ ఒకటి వుండాలని సూచించారు

ప్రమాదాలు నివారణకు మెలకువ అవసరం

రైల్వేలమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ సభలో చర్చను ప్రారంభిస్తూ, భారత రైల్వేలలో ప్రమాదాలు పెరుగుతున్నాయనే అపప్రచారం పొరపాటని ఋజువు చేయడానికి సభవారికి ఆగుకు సంబంధించిన లెక్కలను సమర్పించారు ఇంతవరకు జరిగినదంతా సంతృప్తికరంగానే వుందని నిరూపించడానికి ఈ లెక్కలను చూపించారు ఇంకా జరగవలసింది చాలా వుందనే భావంతోనే తమమన్నారని మంత్రి చెప్పారు

ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ రైలు పట్టాలను క్షేమంగా కాపాడటానికి రైల్వేవారు మొదటి ప్రాధాన్యమిస్తున్నారని భారతకు సంబంధించినంతవరకు రైల్వేలలో పనిచేస్తున్న ప్రతి వ్యక్తి అతి మెలకువగా వ్యవహరించడం చాలా అవసరమని మంత్రి స్పష్టం చేశారు

క్రిందటి ఏడాది నియమింపబడిన కుంజా, సంఘం తాత్కాలిక నివేదిక కొరకు ఎదురుచూస్తోందని తెలియజేశారు.

విధి వ్యవహరణలో అజాగ్రత్తగా వ్యవహరించిన వారిపై తగినశిక్ష విధించడం జరిగిందని 1961-62 సంవత్సరంలో 1648 మంది సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారని తెలిపారు 142 మందిని ఉద్యోగంలోంచి తొలగించడం జరిగిందని మంత్రి చెప్పారు

6 నెల్లలో 1100 రైలుప్రమాదాలు

180 మంది మృతి: రైల్వే ఉపమంత్రి వెల్లడి

